# అమ్మా..గ్రామ దేవతమ్మా.. గ్రామాన్ని చల్లంగా చూడవమ్మా..

**- వైభవంగా గ్రామ దేవతలు దుర్గమ్మ, మారెమ్మ దేవర ఉత్సవాలు....**

**కోసిగి, జనవరి 9, ప్రభాతవార్త :** కోసిగి గ్రామంలోని సిద్దప్ప పాలెంలో కొలువైన శ్రీ దుర్గమ్మ దేవత, మారెమ్మను సిద్దప్పపాలెం గ్రామస్థులు మూకుమ్మడిగా దేవరను అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం "అమ్మా..అమ్మా.. మాయమ్మా మమ్మును చల్లంగా చూడవమ్మా" అంటూ దుర్గమ్మకు మారెమ్మ దేవతకు జేజేలు పలుకుతూ భక్తులు జంతువులను బలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకుని సంబరాలు చేసుకున్నారు. ఇక మహిళలు కలశాలతో, ప్రమీదలు ఏర్పాటు చేసుకుని అమ్మవారికి హారతులను అందించారు. గ్రామంలో కుంభమేళను నిర్వహించి ప్రతి మహిళ తమ తలపై కుంభాలను(కాగులను) తీసుకెళ్లి అమ్మవారికి అర్పించడం విశేషం.. గ్రామాన్ని కాపాడాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, కరువు కాటకాలు కలుగకుండ గ్రామానికి ఏలాంటి అరిష్టం జరుగకుండా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఈ మారెమ్మ దేవర పూజలకు దొర వంశస్థులు మురళీకృష్ణంరాజుదొర, సుందరరాజు దొరలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఆయా గ్రామాలు బంధువులతో, భక్తులతో కిక్కిరిసి పోయింది.. ఎక్కడ చూసినా జనమేజనం..అందరి ఇళ్లల్లో పండగ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు..గ్రామంలో జనసంచారం చోటు చేసుకుంది..ఈ సందర్భంగా ముఖ్యఅతిధులుగా హాజరైన మురళీకృష్ణంరాజుదొరకు, సుందరరాజు దొరకు, ఎస్ఐ



చంద్రమోహన్‌లకు దేవాలయాల మేటీలు చంద్రప్ప ఆధ్వర్యంలోవారిని ఘనంగా సన్మానించి అమ్మవారి నైవైద్యం అందించారు.. ఈ కార్యక్రమంలో ఎస్పీ మేటీలు కోడి ఉరుకుందప్ప, ఎస్ఆర్ ఉరుకుందప్ప,ఎలుకన్న, కర్రెన్న, రమణ, కొల్లి నాగరాజు, చిన్నన్న, గడ్డ ఈరన్న, తిప్పయ్య, వెంకటేశులు, దుర్గప్ప, నరేష్, నరసింహులు, బాలరాజులతో పాటు ఆయా కాలనీల యువకులు తదితరులు పాల్గొన్నారు..


కర్నూలు | నంద్యాల

వార్త

10 జనవరి , 2025 శుక్రవారం పేజీలు 4


# శ్రీశైలం మల్లన్న హుండి
## ఆదాయం రూ.3.39కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి09, ప్రభాతవార్త**

శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు గురువారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,39,61,457/-ల నగదు రాబడిగా లబించింది. కాగా ఆలయ హుండిల రాబాడిని భక్తులు గత 23 రోజుల్లో సమర్పించడం జరిగింది. అదేవిధంగా 481-యుఎస్ఏ డాలర్లు, కెనాడా డాలర్లు-35, సింగపూర్ డాలర్లు 60, యుకే పౌండ్స్-20, మలేషియా రింగిట్ స్-15, కత్తార్ రియాల్స్-45, యూఏఈ దిర్హామ్స్-140, అస్ట్రేలియా డాలర్లు-60, జపాన్ యన్స్-1, సౌదీఅరేబియా-50, రోమనియ లియాస్-10, ఉగండా షిల్లింగ్స్-2,000, ఓమన్ బైసా-600, ఈరోస్-10 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేప్పట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓ డి. పెద్దిరాజు, డిఈఓ రమణమ్మ, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గోన్నారు.



- కర్నూలు జిల్లాలో పోలీస్ శాఖకు
- మీడియాకు మధ్య అంతరం
- వార్తలపై నోటీసులు ఇస్తున్న పోలీస్ శాఖ
- పోలీస్ శాఖపై ఫిర్యాదులు చేస్తున్న మీడియా
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి మీడియా ఫిర్యాదు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ కు ఫిర్యాదులు..
- ఇవ్వనున్న మీడియా

**జర్నలిస్టులను అణచివేయాలని పోలీస్ శాఖ చూస్తుందని మీడియా.... పోలీస్ శాఖను అప్రతిష్ట పాలు చేసేందుకు మీడియా కథనాలు రాస్తుందని పోలీసుల వాదన.. ఎవరికి వారు తామే కరెక్ట్ అంటూ సాగుతున్నారు. ఈ వ్యవహారంతో జిల్లాలో శాంతి భద్రతలపై ప్రభావం పడనుంది.. సమస్యలు బయటకు చెప్పాల్సిన మీడియా... పోలీస్ శాఖ నోటీసులతో అసంతృప్తికి లోనై కళ్ళు మూసుకుంది. మీడియాను కంట్రోల్ చేసాం కదా... అనే ధోరణిలో పోలీసులు మంచి చేస్తున్నారా... ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారా..? అనేది ప్రశ్నార్థకం...**

**కర్నూలు, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లాలో పోలీస్ వ్యవస్థకు మీడియా వ్యవస్థకు విభేదాలు వచ్చాయి. ఎప్పటిలాగానే తాము వార్తలు అందిస్తున్నామని.... ప్రస్తుత అధికారులు మాత్రం వరుసగా నోటీసులు ఇస్తున్నారని మీడియా చెబుతోంది. ఇది ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియాను అణచివేయడమేనని పాత్రికేయులు అంటున్నారు. ఈ నోటీసులు ఇచ్చే సంప్రదాయం ఎంతవరకు సబబు అని గత నెల 30వ తేదీన జరిగిన వార్షిక నివేదిక అందించే ప్రెస్ మీట్ లో పాత్రికేయులు జిల్లా ఎస్పీని ప్రశ్నించారు. అయితే నోటీసులు ఇవ్వడాన్ని ఎస్పీ సమర్థించుకున్నారు. అదే క్రమంలో ఆయన మీడియాను తక్కువ చేసే విధంగా మాట్లాడారని పాత్రికేయులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దాంతో ప్రెస్ మీట్ తర్వాత పోలీస్ శాఖ ఇచ్చిన విందును సైతం కొందరు పాత్రికేయులు బహిష్కరించారు. ప్రెస్ మీట్ లో ఎస్పీ మాట్లాడిన మాటలతో అంతరం మరింత పెరిగింది. అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించి మీడియాలో కథనాలు వస్తే...


• వివరాలు 2లో




# మీడియా.. VS పోలీస్..!

# తిరుమల ఘటన..
## తీవ్ర దిగ్భ్రాంతికరం

**- టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌రావు యాదవ్**

**కర్నూలు హాస్పిటల్, జనవరి 9, ప్రభాతవార్తః**

తిరుమల శ్రీవారిని వైకుంఠ ఏకాదశిరోజు దర్శించుకోవాలని టోకెన్లు తీసుకునే క్రమంలో తొక్కిసలాట ఘటనలో మరణాలుచోటు చేసుకోవడం దురదృష్టకరమని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌రావు యాదవ్ పేర్కొన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌రావు యాదవ్, నాగేంద్ర, సత్రం రామకృష్ణుడు, గుర్రప్ప, అబ్బాస్, భాస్కర్‌రెడ్డి, షేక్షావలి, జేమ్స్, శంకర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తిరుపతి ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారన్నారు. శ్రీవారిని వైకుంఠ ఏకాదశి రోజు దర్శించుకోలన్న ఘటనలో ఈసంఘటన చోటుచేసుకోవడం దురదష్టకరమన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# మెప్మాలో.. మెక్కేస్తున్నారు..?

**- డేటా ఎంట్రీస్ సాకుతో పైసా వసూల్..**
**- మింగ లేక..కక్క లేక..గ్రూపు సభ్యులు**

**స్వయం సహాయక గ్రూపుల ద్వారా మహిళలకు లబ్ది చేకూర్చాలనే ఉద్దేశ్యంతో గతంలో ప్రభుత్వాలు స్వయం సహాయక గ్రూపులను ఏర్పరచి గ్రూపు సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించి ఆర్థికంగా ఎదగాలని గతంలో ప్రభుత్వాలు ఈ విధంగా స్వయం సహాయక పొదుపు గ్రూపులను ఏర్పాటు చేసి వారికి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు పొందేందుకు గ్రూపులను ఏర్పాటు చేసి ప్రతిఒక్క మహిళ ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుంది. పట్టణంలో 3300గ్రూపులు ఉన్నాయి. 96మంది ఆర్‌పిలు వున్నారు. పట్టణంలో మెప్మా అధికారులు డబ్బులు మెక్కేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

**ఆదోని, జనవరి 9, ప్రభాతవార్త :**

**డేటా ఎంట్రీ కోసం ఆర్పీలు పైసావసూల్ :** స్వయం సహాయక గ్రూపులలో సభ్యుల యొక్క వివరాలను కంప్యూటర్లలో డేటా ఎంట్రీ చేసేందుకు ఆర్పీలు గ్రూపులలోని ఒక్కొక్క సభ్యుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో సభ్యుల యొక్క వివరాలను కంప్యూటర్‌లో ఎంటర్ చేస్తే తప్ప సంక్షేమ పథకాలు వస్తాయో లేదోనవే అనుమానంతో గ్రూపులో సభ్యులు ఎక్కడ చెప్పుకోలేక డబ్బులు ఇస్తున్నట్లు సమాచారం. మరికొన్ని చోట్ల అయితే డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే డేటా ఎంట్రీ కోసం కంప్యూటర్ ఆపరేటర్‌కు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వున్నాయి. ఈ విధంగా గ్రూపులోని సభ్యుల దగ్గర కొందరు ఆర్పీలు డబ్బులు వసూలు చేయడంతో మొత్తం మీదికి రూ. లక్షల్లో పైసలు వసూలు చేసినట్లు సమాచారం. మెప్మాలోని ఆర్పీలు ఈ విధంగా డబ్బులు వసూలు చేయడం వలన మెప్మా అధికారలు మెక్కేస్తుననా న్నరని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి తావులేకుండ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే ఇక్కడ మెప్మా సిబ బ్బంది మాత్రం అది మాకేం పట్టలేదు మా పని మేము కానిస్తాం అన్నట్లు ఉందని గ్రూపులలో సభ్యులు వాపోతున్నారు. ఈ విధంగా చేయటం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**మింగలేక కక్కలేక గ్రూపు సభ్యులు :** గ్రూపులోని సభ్యులు డేటా ఎంట్రీ కోసం ఆర్పీలు అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలకు ఎక్కడ చిక్కుపడుతుందనే ఉద్దేశ్యంతో గ్రూప్‌లోని సభ్యులు ఆర్పీలు అడిగిన కాడికి ముడుపులు ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఈ విషయాన్ని బయటకు చేరవేస్తే తాము ఎక్కడ సంక్షేమ పథకాలకు అనర్హులుగా తమ డేటాను ఎంటర్ చేస్తారనే భయంతో వారి పరిస్థితి మింగలేక కక్కలేమన్నట్లుగా ఏర్పడింది.

**డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం :**

**సిఎంఎం జిలాన్ భాష**

ఆర్పీలు డబ్బులు వసూలు విషయమై ప్రభాతవార్త మెప్మా సిఎంఎం జిలాన్ భాష వివరణ కోరగా ఆర్పీలు ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని డేటా ఎంట్రీ చేయాల్సిన బాధ్యత ఆర్పీలుపైన ఉంటుందని ఇలా డేటా ఎంట్రీ చేయకుండ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసి వసూలు చేస్తే అలాంటి ఆర్పి పేర్లను తమ దృష్టికి తీసుకొచ్చి ఫిర్యాదు చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రతి ఒక్కరిలో దైవ భక్తిని పెంపోందించుకోవాలి

**: దైవ భక్తికి ప్రతిక ఇస్తేమా.. ప్రార్థనాలు..: మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి**
**: ఇస్తేమా ప్రార్థనలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు : ఎంపి బైరెడ్డి శబరి**



**ఆత్మకూరు, జనవరి09, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరిలో దైవ భక్తిని పెంపోందించేందుకు తబ్లిగ్ ఇస్తేమా ప్రతికగా నిలుస్తుందని టిడిపి నందికొట్కూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఇస్తేమా ప్రార్థనలను సందర్శించారు. ముందుగా ముస్లిం సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ప్రతి మానవుడు దైవ భక్తితో కలిగి ఉండాలన్నారు. మనిషికి ముఖ్యంగా మూడు బయాలు ఉండాలన్నారు. ఒటికి దేవుడంటే భయం, రెండు తల్లిదండ్రులు భయం, మూడు సమాజం అంటే భయం ఉండాలని ఈ మూడు భయాలు ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరుల ముందు తెలిపారు. అన్ని మతాల వారు అభివృద్ధి చెందాలని ఆశబావం వ్యక్తం చేశారు. ప్రజలో దైవ భక్తిని పెంపోందించేందుకు ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు జరగడం అభినందనీయమన్నారు. కడప, కర్నూలు, చిత్తూరు, నంద్యాల అనంతపురం జిల్లాల నుంచి తరలి వచ్చిన ముస్లిం సోదరులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాని విజయవంతంగా కొనసాగించిన రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడు, నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శభరి తరపున మీడియా సమక్షంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్ గౌస్‌లాజం, ముస్లిం మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గోన్నారు.

# భస్మాసుర హస్తంలా.. ఇసుకాస్త్రం..!



- ఇసుక సునామీలో ప్రజలు
- సొమ్మొకడిది సోకొకడిది
- దళారుల చేతుల్లో ఉచిత ఇసుక
- పట్టించుకోని రెవెన్యూ, పోలీస్ , మైనింగ్ అధికారులు
- లక్షల్లో ఇసుక దందా...
- సీఎం లక్ష్యానికి తూట్లు..

**ఇసుక ,ఇసుక ,ఇసుక ఉచిత ఇసుక ,అంతా భ్రమ, ఎందుకంటే ఉచిత ఇసుకంత దళారుల చేతుల్లో ఉంది, వారి కనుసన్నల్లో ట్రాక్టర్లు నడుస్తున్నాయి, వారి కనుసన్నల్లో ఇసుక రవాణా హై స్పీడ్ తో పరిగెత్తుతుంది, కానీ గత ఇసుక సునామీలో ఎన్నో కుటుంబాల ఆర్థిక స్థితిగతులను తలరాతలను మార్చిన ఇసుక ఇప్పుడు అధికార పార్టీ ,గతంలో ప్రతిపక్ష పార్టీగా ఉన్న తెలుగుదేశం పార్టీకి ఇసుక ఒక అస్త్రంగా మారి గెలుపోటములను శాసించింది. పేదలకు అత్యంత అవసరమయ్యే ఇసుక రాజకీయ నాయకుల తలరాతల మార్పులో కీలక పాత్ర పోషించింది, ప్రస్తుత ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదా! ఏమో ఇప్పుడు గత ప్రభుత్వం లానే ఇసుకపై ఎలాంటి మార్పు లేదని ఆరోపణలు ఆరంభమయ్యాయి. మరి ఉచిత ఇసుక సరఫరా ఉందా! లేనట్లా లేదా నాయకుల నోటి మాటలకే పరిమితం అయిందా .ఇసుక అక్రమ రవాణా పై సంబంధిత అధికారులు శీతకన్ను వేయడంతో ఇసుక సరఫరా దళారుల చేతుల్లోకి వెళ్లిందా? సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా ప్రభుత్వ అనుమతులు ఉన్న రీచ్ లు ఏమైనట్లు. ఉచిత ఇసుక దందా దళారుల చేతుల్లో కొనసాగితే తెలుగుదేశం పార్టీకి ఇసుకాస్త్రం భస్మాసుర హస్తంలా మారనుందా,**

**మిడుతూరు జనవరి 9 ప్రభాతవార్త:**

గతంలో వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఉచిత ఇసుక విధానంపై చేపట్టిన సంస్కరణలు దళారులకు సొమ్ము చేసుకోవడానికి ఉపయోగ పడిందని ఆరోపణలు వెల్లువచ్చాయి. దీంతో గతంలో చేపట్టిన ఇసుక విధానం ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని తెలుగుదేశం పార్టీ ఆరోపణ. ఇసుకాస్త్రమే ప్రధాన ఆయుధంగా టిడిపి ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకెళ్లింది. వైకాపా ఇసుకపై చేపట్టిన విధానం వల్ల వేలాది కుటుంబాలు వీధిపాలయ్యాయని, వ్యాపారాలు దెబ్బతిని ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయి చితికిపోయాయని, వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి ఇసుక కొనాల్సి వచ్చిందని, ఇంటి నిర్మాణంలో సగం పెట్టుబడి ఇసుకకు వెచ్చించాల్సి వచ్చిందని ,టిడిపి, వైకాపా పై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసింది. మా ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఉచిత ఇసుక విధానాలను అమలు చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించాడు. అదేవిధంగా ఉచిత ఇసుకపై విధి విధానాలు అమలుకు ఆదేశాలు జారీ చేశారు. అందుకు అనుగుణంగా కర్నూలు, నంద్యాల ,కడప జిల్లాల నుండి ఇసుక తరలించుకోవడం కోసం ఇసుక నిల్వ కోసం ప్రత్యేక అనుమతులు జారీ చేశారు. మరి ఉచిత ఇసుక సరఫరా లో సమస్య ఎక్కడ మొదలైంది. ఎక్కడంటే అక్రమ ఇసుకను అడ్డుకట్ట వేయాల్సిన రెవిన్యూ ,పోలీస్ ,మైనింగ్ అధికారులు పట్టించుకోక పోవడం వల్ల ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


• వివరాలు 2లో


## అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత



**మంత్రాలయం, జనవరి 9, ప్రభాతవార్త:**

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని తుంగభద్ర నదినుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకున్నట్లు తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు. వివరాల మేరకు నదినుండి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతునారన్న రాబడిన సమాచారం మేరకు గురువారం తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నామన్నారు. ఇందులో మూడు ట్రాక్టర్‌లను గుర్తించి ఇక్కొక్క ట్రాక్టర్‌కు రూ. 5000 చొప్పు మొత్తం రూ. 15,000 జరిమానా వేశామన్నారు. కావున అధికారుల అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేయకూడదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## చెరువును తవ్వేస్తున్న అక్రమార్కులు

**- పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లు, జెసిబితో తవ్వకాలు**
**- కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు**



**మంత్రాలయం, జనవరి 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రచ్చుమర్రి, సుంకేశ్వరి గ్రామాల మధ్య శ్రీ గురురాఘవేంద్ర ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించిన బసలదొడ్డి ఎత్తిపోతల పథకం చెరువును అక్రమార్కులు యధేచ్ఛగా తవ్వేస్తున్నారు. పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లు, జెసిబితో గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు చెరువును యధేచ్ఛగా తవ్వుతునాన్న అడిగే నాధుడు కరువయ్యారు. ఒక్కో ట్రాక్టర్ గరుసును రూ. 1000-1500 వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చెరువు ఆనకట్ట సమీపంలోనే గరుసును తువ్వతుండడంతో ఆనకట్టకు తీవ్ర ప్రమాదం పొంచివున్నట్లు ఆయా గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. చెరువులో పట్టపగలు గరుసును తవ్వుతున్నా సంబంధిత ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం లేదు. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు చెరువువద్దకు చేరుకొని జెసిబి, ట్రాక్టర్‌లను మాధవరం పోలిస్ స్టేషన్‌కు తరలించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిచి చెరువులో గరుసును తవ్వకుండా కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మీడియా వర్సెస్ పోలీస్

**కర్నూలు, జనవరి 09, ప్రభాతవార్త :** వాటిని విచారించాల్సిన పోలీస్ శాఖ... ఆ కథనం రాసిన మీడియా వ్యక్తులే సాక్షాలు ఇవ్వాలని... అవసరమైతే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన నేరస్తులను కూడా పట్టుకొని తమ ముందు హాజరపరచాలని... అప్పుడే వార్తలు రాయాలని... లేదంటే నోటీసులు ఇస్తామని బెదిరిస్తున్నారని పాత్రికేయుల్లో చర్చ సాగుతోంది. జోరుగా పేకాట సాగుతుందని వార్త రాస్తే.. విచారించి అరికట్టాలి. కానీ తాము వెళ్ళినప్పుడు సదరు పేకాటరాయుళ్ల లేరని ఆ వార్త ఎలా ఇచ్చారని నోటీసులలో ప్రశ్నించారు. వార్త రాసే సమయంలో ఉన్న పేకాట రాయుళ్లు... పోలీసులు వచ్చాక కూడా అలాగే ఉండాలంటే ఎలా సాధ్యం అని పాత్రికేయులు ప్రశ్నిస్తున్నారు.. తాజాగా ఓ విలేకరిపై ఉలిందకొండ పోలీస్ స్టేషన్లో వార్తా కథనం రాసినందుకు గాను కేసు నమోదు చేశారు. .అసలా విలేకరి రాసిన కథనం ఉదయం నుంచి వివిధ టీవీ ఛానల్ లలో ప్రసారం అయింది. టీవీ న్యూస్ ప్రసారాల ఆధారంగా వార్త రాసే అవకాశం ఉంది. మరి ఉదయం నుంచి ఆ వార్తను టెలికాస్ట్ చేసిన ఎలక్ట్రానిక్ మీడియాను వదిలి... మరుసటి రోజు వచ్చిన పేపర్లో వార్త రాసిన విలేకరిపై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై న్యూస్ ప్రజెంట్ చేయడం గత పది రోజులుగా మీడియా మానేసింది. కేవలం ప్రమాదాలు, పోలీసులు నమోదు చేసిన కేసులకు సంబంధించిన వార్తలు మాత్రమే నామమాత్రంగా రాస్తున్నారు. బియ్యం అక్రమ రవాణా.. మట్కా, పేకాట, గొడవలు, బెదిరింపులు, కుట్ర కోణాలు లాంటి విషయాలను మీడియా పట్టించుకునే పరిస్థితి పోయింది. మరి పోలీస్ వ్యవస్థ ఎంత విస్తారంగా పనిచేస్తుంది ? మీడియా సపోర్ట్ లేకుండానే శాంతి భద్రతలు ఎంతవరకు కాపాడుతారు. ఈ మధ్యకాలంలో కర్నూలు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 నెలల బాలుడు అపహరణకు గురయ్యాడు. ఆ విషయంలో పోలీసులు నానా తండాలు పడి ఆ బాలుడిని గుర్తించేందుకు సుమారు నెలరోజుల పాటు ప్రయత్నించారు. ఆ విషయంలో మీడియా పెద్దగా స్పందించలేదు. బాలుడు అపహరణకు గురయ్యాడని.. తెలిస్తే సమాచారం ఇవ్వాలని కానీ.. చిన్నారి ఫోటోలు పదేపదే ప్రసారం చేయడం కానీ... ఇతర అనుమానాలను వెలుగులోకి తేవడం కానీ చేయలేదు. ఆ చిన్నారి అపహరణ కేసును ఇప్పటివరకు పోలీసులు చేదించలేకపోయారని చెప్పక తప్పదు. మీడియా సపోర్ట్ అవసరం లేదని కర్నూలు పోలీసులకు తెలిసినంతగా రాష్ట్ర ప్రభుత్వాలకు, దేశ ప్రభుత్వాలకు, ప్రపంచానికి తెలియదా అనే ప్రశ్న వినిపిస్తోంది. ప్రజాస్వామ్య పాలనలో మీడియా బాధ్యత ఎంత కీలకమో అందరికీ తెలిసిందే. అదేవిధంగా మీడియాను కట్టడి చేయడం ఎంత ప్రమాదమో కూడా అందరికీ తెలిసిందే. ఏది ఏమైనా మీడియాను కట్టడి చేస్తున్నారనే విషయంపై మీడియా అసంతృప్తితో ఉంది. పోలీస్ శాఖకు సపోర్ట్ చేయకూడదని కొన్ని మీడియా సంస్థలు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితి ఎక్కడికి దారితీస్తుందో చెప్పలేము. జిల్లాలో మీడియాకు పోలీస్ వ్యవస్థకు ఏర్పడిన విభేదాల నేపథ్యంలో మీడియా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి లోకేష్ లు కర్నూలు పర్యటనకు వస్తే వారికి సైతం ఫిర్యాదులు చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే పవన్ కళ్యాణ్, లోకేష్ పర్యటనలు వాయిదా పడ్డాయి. వారు పర్యటనకు వచ్చినప్పుడు ఫిర్యాదులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మీడియా నుంచి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తో పాటు, ప్రభుత్వాలకు ఫిర్యాదులు ఇవ్వాలనే ఉద్దేశంలో ఉన్నారు. తమకు ఇచ్చిన నోటీసులు పూర్తిగా అణచివేత ధోరణిలో ఉన్నాయని ఫిర్యాదులు చేయనున్నారు. ఏది ఏమైనా మీడియా.. పోలీసు వ్యవస్థ కలసికట్టుగా పనిచేసే పరిస్థితులు జిల్లాలో లేవని చెప్పవచ్చు. ఈ పరిస్థితులను మార్చకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం లేకపోలేదు.

## భస్మాసుర హస్తంలా.. ఇసుకాస్త్రం..!

సీఎం చంద్రబాబు అమలుపరుస్తున్న ఉచిత ఇసుక విధానానికి తూట్లు పడుతున్నాయి. అక్రమ ఇసుక ఎవరు చేసినా ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని సీఎం హెచ్చరిస్తున్న ,అక్రమ ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది. ఇది ఇలా ఉండగా నిడ్జూరు, మునగాలపాడు, వెంకన్న బావి, పంచలింగాల ,పూడూరు , గ్రామాల నుండి ఇసుక ట్రాక్టర్ల ద్వారా నందికొట్కూరు ఆత్మకూరు ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. అయితే పై గ్రామాలలో ఇసుక అవసరమైన వారు తమ గ్రామ సచివాలయంలో ఏపీ సాండ్ మేనేజ్మెంట్ సిస్టం పేరుపైన అనుమతి పొంది మేము ఇల్లు కట్టుకుంటామని సమాచారం అందజేస్తే 140 టన్నుల వరకు ఇసుక తీసుకెళ్లడానికి అనుమతిస్తూ రాయల్టీ ఇవ్వడం జరుగుతుంది. ఆయా రాయల్టీ తీసుకొని ప్రభుత్వ అనుమతి ఉన్న ఇసుక రీచ్ వద్దకు వెళ్లి ఆ రాయల్టీ చూపిస్తే ట్రాక్టర్ పై ఇసుక వేయడం జరుగుతుంది. అంతేకాకుండా పై గ్రామాలలో అనుమతి పొందిన ఇసుక ఆయా గ్రామాల పరిధిలో మాత్రమే సరఫరా చేసుకోవాలి కానీ ఇతర ప్రాంతాలకు తరలించకూడదని నిబంధనలు ఉన్నాయి. కానీ అలా కాకుండా ఆయా గ్రామాల నుండి నందికొట్కూరు ఆత్మకూరు ప్రాంతాలకు ఇసుక అక్రమంగా తరలి వెళుతుంది. కానీ ప్రస్తుతం నిబంధనలు అంటూ, ఏమీ జరగడం లేదు. నేరుగా ఎక్కడైనా ఇసుక దొరికే ప్రాంతానికి వెళ్లడం అక్కడ దళారులకు వేలల్లోసొమ్ము చెల్లించడం అక్కడనుండి ఇసుకతో కూడిన ట్రాక్టర్లు గ్రామాలకు వెళ్లి వేలాది రూపాయల తో విక్రయించడం జరుగుతుంది. అంతేకాకుండా కృత్రిమ కొరత సృష్టించడానికి కూడా మధ్య దళారులు వెనకాడడం లేదని పలువురు అంటున్నారు. ప్రభుత్వ మాత్రం ఇసుక ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెబుతున్న అక్రమ ఇసుక దందా దళారుల పెత్తనంతో కొనసాగుతుంది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భవిష్యత్తులో ప్రతిపక్షానికి ఈ ఇసుక విధానం తెలుగుదేశం పార్టీపై బస్మాసు రా హస్తంలా మారే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే అక్కడక్కడ ఉచిత ఇసుక విధానంపై ప్రజల్లో వ్యతిరేకత కనబడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి రావాలి. ఈ విషయంపై నందికొట్కూరు తాసిల్దారు శ్రీనివాసులను వివరణ అడిగే ప్రయత్నం చేయగా ఆయన ఫోను లిఫ్ట్ చేయలేదు. అదేవిధంగా ఈ విషయంపై మిడుతూరు తాసిల్దారు శ్రీనివాసులను వివరణ కోరగా ఈ విషయంపై పూర్తి సమాచారం నా దగ్గర లేదని విచారించి విషయం చెబుతానని అన్నారు. ఇక్కడ ఇది పరిస్థితి అండి.

## మహిళలు చైతన్యవంతులు కావాలి

**– ఎంపీడీఓ వరలక్ష్మి**



**హోలహర్వి, జనవరి09, ప్రభాతవార్త;** మహిళలు చైతన్యవంతులు కావాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు, మహిళా సంరక్షణ కార్యదర్శులకు కిషోర వికాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. ప్రస్తుతం పరిస్థితుల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అంతేగాకుండా మహిళలు తమ పిల్లలను బడికి పంపించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. మహిళలు విద్యాంతులు అయినప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు చిన్న వయస్సులోనే వివాహాలు చేయడం వల్ల పిల్లలు మానసికంగా, శారీరకంగా అనారోగ్యాలకు గురవుతారని ఆమె తెలిపారు. చిన్న వయస్సులోనే పెళ్లిళ్ల చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు మహిళా సంరక్షణ కార్యదర్శులు గ్రామాల్లో మహిళలను చైతన్య పరచాలన్నారు. మహిళలు చట్టాలపైన అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఈరన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రావతి, చందన, ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిమెంటు బ్రిడ్జి నిర్మించాలి..!



**హొళగుంద,జనవరి 9,ప్రభాతవార్త:** హొళగుందలో అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే భక్తులు,రైతులకు కాలువ దాటే ఐరన్ బ్రిడ్జి శిథిలామైందని దానికి బదులుగా సిమెంటు బ్రిడ్జి నిర్మించాలని ఎల్ఎల్‌సి జూనియర్ ఇంజనీర్‌ను ఏఈఎన్ ప్రసాద్,సి మహేష్, మల్లప్ప,ఉమేష్,సుదర్శన్ శెట్టి,కుబేర శేఖరలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నిర్మించిన ఐరన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని ఇది ఎప్పుడు కూలిపోతుందో తెలియదని బ్రిడ్జి దాటడానికి భక్తులు,రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున ఈ విషయాన్ని పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి సిమెంటు బ్రిడ్జి నిర్మాణానికి సహకరించాలని గ్రామప్రజలు,రైతుల తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో రఘు,ఉమేష్, సాయిభేష్,సుదర్శన్‌శెట్టి, మంజు,రాజా,దుర్గప్ప,మల్లికార్జున,శ్రీ ఆంజనేయస్వామి సేవసమితి సభ్యులు పాల్గొన్నారు.

## పోషాకాహారంతోనే ఆరోగ్యం పదిలం



**రుద్రవరం, జనవరి 9, ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చని వైద్యాధికారి అమర్నాద్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 25 మంది గర్భిణి స్త్రీలకు వైద్య ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 9, 10 తేదిల్లో గర్భిణి స్త్రీలకు హెచ్‌బి, షుగర్, రక్తశాతం, హెచ్‌ఐవి, హెచ్‌బిఎస్‌ఏజి, బీపీ పలు ఆరోగ్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గర్భిణి స్త్రీలు ఆకుకూరలు, కూరగాయలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 12నశ్రీరామ్ హాస్పిటల్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు

**పత్తికొండ,జనవరి 9,ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలో శ్రీరామ్ హాస్పిటల్ ఆద్వర్యంలో ఈ నెల 12న ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ ఎండి నీలకంఠ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మహిళలను ఉత్సాహ పరచాలనే ఉద్దేశ్యంతో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగ్గులపోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5016లు,2వ బహుమతి రూ.3016,3వ బహుమతి రూ.2016లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9885713805,9885467692ను సంప్రదించాలన్నారు.

## 19 వరకు సంక్రాంతి సెలవులు

నంద్యాల హాస్పటల్ ,జనవరి 9,ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ యాజమాన్యంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు 10.01.2025 నుండి 19.01.2025 వరకు అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సంక్రాంతి సెలవులు ఇవ్వడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే మిషనరి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు 11.01.2025 నుండి 15.01.2025 వరకు ఇవ్వడమైందని ఆయన తెలిపారు. సంక్రాంతి సెలవుల్లో పదవ తరగతి భోధిస్తున్న ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఫోన్ ద్వారా విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి అసైన్మెంట్ ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేయాలని, మార్చి 2025లో జరగబోయే ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు సంసిద్దం చేయాలని కోరమైందిన్నారు.

## ఉపాధి కల్పించి వలసలను నివారించాలి



**ఆస్పరి,జనవరి 9,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జి రంగస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి పనులు లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారన్నారు. గ్రామాలలో ఉపాధి పనులు చేపట్టి వలసలను నివారించాలన్నారు. పనులు లేక వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లి ప్రమాదానికి గురవుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధి కూలీలకు అవగాహన కల్పించి ఉపాధి పనులు పెట్టి రోజువారి వేతనం రూ.500లు ఇవ్వాలని,ప్రతిజాబ్ కార్డుకు 200రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే నెలాఖరులో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బాలకృష్ణ,మండల కమిటీ సభ్యులు మల్లేష్,రవి,మధురెడ్డి,రవి,పెద్ద వీరభద్రి,ఈరన్న తదితరులున్నారు.

## ఉచిత ధ్యానయోగ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**కొత్తపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించబోతున్న ఉచిత ధా ్యనయోగ అధ్యాత్మిక శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువు జ్ఞానప్రసాద్ గురువారం తెలిపారు. ఈనెల 11 నుంచి 13వ తేది వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత ధ్యానయోగ శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగ చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయని తద్వారా శరీరమానసిక ధృడత్వం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యువతీ యువకులు ఈ ఉచిత ధ్యానయోగ అధ్యాత్మిక శిక్షణ శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈయోగ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అంబేద్కర్‌కు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



**కొత్తపల్లె, జనవరి 9, ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌పై బిజెపి నేత అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యాలకు వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అతావుల్లా, ఉపాధ్యక్షులు మద్దిలేటిలు డిమాండ్ చేశారు. వారు శుక్రవారం మండల కే ంద్రమైన కొత్తపల్లిలో అంబేద్కర్ విగ్రహం నందు వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌పై మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యాలు వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపిసిసి, పిసిసి, డిసిసి సంయుక్త పిలుపుమేరకు కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిలారెడ్డి నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు జంగిటి లక్ష్మీనరసింహాయాదవ్, నందికొట్కూరు ఇంచార్జీ కె నాగరాజు ఆదేశాల మేరకు కొత్తలపల్లెలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. రాజ్యాంగ నిర్మాతపై ఇష్టానుసారంగా మాట్లాడడం అమిత్‌షాకు తగదన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సద్దాం, నూరుల్లా, పలువురు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో క్షుద్రపూజ స్వామి

**ఆదోనిటౌన్, జనవరి09, ప్రభాతవార్త;** పట్టణంలో ప్రేమించిన యువతి మనస్సు మార్చేందుకు క్షుద్ర పూజలు చేస్తున్న ఓ ఇంట్లో క్షుద్ర పూజ స్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గత రెండు రోజుల క్రితం పట్టణశివారులోని ఓ ఇంట్లో క్షుద్రపూజలు చేస్తుండగా పోలీసులకు సమాచారం మేరకు స్వామిపై దాడి చేసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అదుపులో తీసుకున్న స్వామిని పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన వడ్డెరలు

గడివేముల, జనవరి09, ప్రభాతవార్త; మొదటితరం స్వాతంత్ర్య సమరయోధుడు రేనాటి వీరుడు ఒడ్డె ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం కోసం జీవో విడుదల చేయడంపై వడ్డెరలు హర్ష వ్యక్తం చేశరు. బీసీ వెల్ఫేర్ మంత్రి సబితా సెక్రటరేట్‌లో ప్రెస్‌మీట్ ద్వారా వడ్డే ఓబన్న జయంతి అధికారికంగా జరిపే జీవో ప్రకటించడం సంతోషంగా ఉందని అఖిల భారత ఒడ్డె ఓబన్న సేవాసమితి అధ్యక్షులు వడ్డే బాల నరసింహులు, నంద్యాల జిల్లా అధ్యక్షులు బీవీఎన్‌రాజు తెలిపారు. ఈనెల 11వ తేదీన గుంటూరులోని ఏ1 ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వం అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలను నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షులు బీవీఎన్‌రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బీసీ వెల్ఫేర్ మంత్రి సబితా, నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వడ్డెరల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## శ్రీసంకల్ప్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త:** పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి సంకల్ప్ పాఠశాల చైర్మన్ సుధాకర్ వారి సతీమణి రమ్యరెడ్డి, ప్రిన్సిపాల్, బోధన బోధనేతరసిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం లక్ష్మీపూజతో ప్రారంభమై పొంగలి, నైవేద్యం సమర్పణ చిన్నారులకు బోగిపళ్ల పోయుట విద్యార్థుల నృత్యాలు, సంక్రాంతి పాటలు, డ్యాన్సులు, కిట్స్, గాలిపటాలు ఎగురవేయడం, రంగవల్లుల పోటీలతో పాఠశాల ప్రాంగణం అంతా కనువిందు చేసింది. కొందరు చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో అలరించగా మరికొందరు చిన్నారులు పంచకట్టులో కన్నులు మిరిమిట్లు గొలిపించారు. "హరిదాసు" జంగమ్మదేవర, బుడబుక్కల వేషధారణలో విద్యార్థులు అందరిని అకట్టుకున్నారు. సంక్రాంతి మూడు రోజుల పండుగ భోగి, మకర సంక్రాంతి, కనుమ మూడు రోజుల పండుగను తలపిస్తు సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేస్తు ఆనందోత్సవాలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు ముగిశాయి. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి పాఠశాల యాజన్యం ధన్యవాదాలు తెలిపారు.

## సంక్రాంతి పండగ విశిష్టతను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి ; సీఐ నల్లప్ప

**– నారాయణ కళాశాలలో సంక్రాంతి పండగ సంబరాలు**



**ఆదోనిలీగల్, జనవరి09, ప్రభాతవార్త;** సంక్రాంతి పండగ విశిష్టత, సాంప్రదాయాల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని, నేటితరం విద్యార్థులకు తెలియజేయాలని తాలూకా పోలీస్‌స్టేషన్ సీఐ నల్లప్ప అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఏజీఎం రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి పండగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ పండగను పురస్కరించుకుని విద్యార్థులు వేసిన హరిదాసు వేషాధరణ, భోగి మంటలు, సంక్రాంతి సందర్భంగా వండించే వంటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదోని తాలూకా పోలీస్‌స్టేషన్ సీఐ నల్లప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ గురించి చాలా గొప్పగా విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు పెద్దల నుంచి సంప్రాదాయాలు, పండగల విశిష్టతల గురించి తెలుసుకుని వాటిని పాటించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరిలో జరుపుకునే ఈ పండగ రైతులకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రైతుల పండగను మన పండగలుగా జరుపుకునే గొప్ప సంస్కృతి మనదని చెప్పారు. ఈ పండగను మన రాష్ట్రంలో గొప్పగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజేంద్రప్రసాద్, సాయిశంకర్, ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ జీవని, ఈ కిడ్జ్ వైస్ ప్రిన్సిపాల్ జస్వితా, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే కిశోరి బాలికలలో రక్తహీనత తగ్గించవచ్చు..!



**దేవనకొండ,జనవరి 9,ప్రభాతవార్త:** మంచి పౌష్టికాహారంతోనే కిశోరి బాలికలలో రక్తహీనత తగ్గించవచు ్చనని ఎంపిడిఓ గౌరీదేవి,ఎంఈఓ నిర్మలాదేవి,సిహెచ్ఓ భాగ్యలక్ష్మి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీతలు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వేల్ఫేర్ అసిస్టెంట్, జీఎంఎస్‌కె, ఏఎన్ఎం, ఏడబ్ల్యుడబ్ల్యులకు కిశోరి వికాసంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆద్వర్యంలో మిషన్ శక్తిలో భాగంగా కిశోరి వికాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,గ్రామీణ ప్రాంతాల్లో కౌమర వయసు గల పిల్లల పరిస్థితులు మరియు వారి అభివృద్ధికి కిశోరి వికాసం పని చేస్తుందన్నారు. 11నుండి 18సం॥ల కిశోరి బాలికలను ఒక గ్రూప్‌గా ఏర్పరచి వారికి ఆరోగ్యం,పోషణ,సంరక్షణ,సాధికారత,లింగ వివక్షతలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు.

## హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సభ్యులుగా డి రత్నమయ్య

**ఆళ్లగడ్డ, జనవరి 9, ప్రభాతవార్త:** మానవ హక్కులు అండ్ అవినీతి వ్యతిరేక సంస్థ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి గారి మల్లికార్జునరెడ్డి అధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సభ్యులుగా దాలు రత్నమయ్యను ఎన్నుకున్నారు. ఈసందర ్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఈసంస్థ తెలంగాణ కర్నాటక, ఢిల్లీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోపనిచేస్తుందన్నారు. జాతీయస్థాయిలో కార్యవర్గం ఉందని ప్రజలకు, పౌరులకు, మానవ హక్కులకు భంగం కలిగినా ఈసంస్థ స్పందిస్తుందన్నారు. జిల్లా అధికారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ సంస్థ పనిచేస్తుందని ఆయన తెలిపారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



**చాగలమర్రి, జనవరి 9, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని శ్రీవాసవీ డిగ్రీ కళాశాలలో ఆల్‌డిక్షన్‌టెక్నాలజీ ఇండియన్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాకు గురువారం విశేష స్పందన వచ్చింది. ఈసందర్భంగా కంపెనీ రిక్రూట్‌మెంట్ అధికారి సాయిసునీల్ మాట్లాడుతూ ఈజాబ్ మేళాకు 110 మంది యువతీ యువకులు హాజరయ్యారని ఇందులో 90మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశామన్నారు. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించామన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రఘురాం, ఇంటర్ కళాశాలల కరస్పాండెంట్ ఆర్ఎస్ రమణగుప్తా, కార్యదర్శి పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ షాబుద్దిన్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మహేశ్వరయ్య, కంపెనీ సూపర్‌వైజర్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20వతేదిన రాయలసీమ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి



**ఆత్మకూరు,జనవరి09,ప్రభాతవార్త:** దేశ సమైఖ్యత మత సమరస్యం, స్వేచ్ఛ, సమానత్వం, ప్రజా స్వామ్యం, ప్రగతి బాటలో ముందుకు అడుగు వేదామని భారత రాజ్యాంగంపై బిజెపి కుట్రాలను తిప్పి కొట్టి భారత రాజ్యాంగం కాపాడి దేశాని రక్షించుకుందామని సిపిఐ ఎంఎల్ఏ లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఏ ఉమ్మడి జిల్లాల కార్యదరి ్శ ఎస్.నాగార్జునలు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు రాయలసీమ జిల్లాల రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 20వతేదిన కర్నూలు అంబేద్కర్ భవనంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాయలసీమ జిల్లాల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార ్యక్రమాని విజయవంతం చేసేందుకు ప్రజా సంఘాల నాయకులు తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసిటియు నాయకులు షేక్షావలి, ఐసా ఆత్మకూరు డివిజన్ అధ్యక్షులు వర్దన్ అజయ్, రాజేష , వంశీ, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు ఆధ్వర్యంలో 10 సంక్రాంతి ముగ్గుల పోటీలు

**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవనం అవరణలో జనవరి 10 సాయంత్రం నాల్గు గంటలకు ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించబడునని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి జిల్లా ప్రధాన కార్యదర్శి టికే జనార్దన్‌లు ప్రకటనలో తెలిపారు. ఈపోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేయబడునని తెలిపారు. పట్టణంలో ఉన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్‌ను పునరుద్దరించండి



**ఉయ్యాలవాడ, జనవరి 9, ప్రభాతవార్త:** ఉయ్యావాడ మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత ్సరాల నుండి అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ లేక చిన్నపిల్లలు, బాలింతలు చాల వరకు అవస్థలు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ లేక చిన్నపిల్లలను తల్లిదండ్రులు స్కూల్‌కు పంపడం మానేశారు. ఈసమస్య ఇలానే ఉంటే చాలవరకు అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసే పరిస్థితి వస్తుందని ఈ సమస్యను విద్యుత్ సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో మండల పరిపాలన అధికారి ఉమా మహేశ్వర్‌రావు, తహశీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఫణీంద్ర కుమార్‌ను అభినందించిన బీసీ రాజారెడ్డి

**– రీ సైక్లింగ్ ఆర్ట్‌లో ఫణీంద్ర కుమార్ ప్రతిభ**

**– రెండోసారి ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన ఫణీంద్ర కుమార్**



**బనగానపల్లెరూరల్, జనవరి9, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పసుపల గ్రామానికి చెందిన ఫణీంద్ర కుమార్ రీ సైక్లింగ్ ఆర్ట్‌లో కనబరిచిన ప్రతిభకు రెండోసారి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించారు. ఈ మేరకు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గురువారం ఫణీంద్ర కుమార్‌కు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఫణీంద్ర కుమార్ రీ సైక్లింగ్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తుండడం అభినందనీయమన్నారు. ఖాళీ సిగరెట్ ప్యాకెట్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, ఫ్యాబ్రిక్స్ తదితర వ్యర్థాలతో 210 ఫీట్స్ 7 ఇంచుల డీఎన్ఏ మోడల్ చేసి రెండోసారి ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించాడన్నారు. ఫణీంద్ర కుమార్ భవిష్యత్తులో మరెన్నో ప్రజోపయోగ పర్యావరణ ప్రయోగాలు చేసి రికార్డులు సాధించాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు. ఇప్పటి వరకు ఫణీంద్ర కుమార్ అధికారికంగా నాలుగు రికార్డులు సొంతం చేసుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇంతకుముందు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడన్నారు. అదే విధంగా 2023 డిసెంబర్ 29వ తేదిన పంజాబ్ అమృతసర్‌లోని గురునానక్ ఆడిటోరియంలో జరిగిన ఇంటర్నేషనల్ అవార్డు షో లో అవార్డు అందుకున్నాడని తెలిపారు. ఫణీంద్ర కుమార్ రీ సైకిల్ ఆర్టిస్ట్ అండ్ రైటర్‌గా రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీసీ రాజారెడ్డి ఆకాంక్షించారు. ఫణీంద్ర కుమార్ చాలా సిన్సియర్‌గా రీ సైక్లింగ్ గురించి సమాజంలో అవగాహన పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాడని అందరు అతన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట శివశంకర్, భాస్కర్, నుసి విష్ణువర్దన్‌రెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని క్లస్టర్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం భారత అంతరిక్ష పరిశోధనసంస్థ (ఇస్రో) అన్‌లైన్‌లో అందిస్తున్న సి సైన్స్ ప్రోగ్రామ్ క్లస్టర్ యూనివర ్శిటి నోడల్ కేంద్రమైన కవిఆర్ కళాశాలలో మధ్యాహ్నం ప్రారంభించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష పరిశోధనసంస్థ ఇస్రో ఈ అవకాశాన్ని ఇవ్వడం ద్వారా ఇక్కడ విద్యార్థులకు ఒక వరంగా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ అన్‌లైన్ ట్రైనింగ్ భారతదేశంలోని 340 రాష్ట్రాల్లోని 515 నోడల్ సెంటర్స్‌లో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్ గౌరవ అతిథిగా హాజరయి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కొత్తటెక్నాలజీ గురించి తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ యూనివర్శిటి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపి రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**హొళగుంద, జనవరి 9,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం హొళగుందలోని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయ ఆవరణ నందు ఏపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా చాకలి మంగయ్య,ఎల్ఐసి లక్ష్మన్న,మల్లికార్జున,మహేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులకు సామాజిక భద్రత లేదని రజకుల పట్ల దాడులు మహిళలు,బాలికలపై అత్యాచారాలు నేటికీ కొనసాగుతున్నాయని వీటిని అరికట్టేందుకు ఎస్‌సి,ఎస్‌టి,అట్రాసిటీ మాదిరిగా సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. రజక కార్పొరేషన్‌కి(వెయ్యి)రూ.1000కోట్లు కేటాయించాలని చెప్పారు. రజక వృత్తిదారులకు కార్పొరేషన్ ద్వారా 90శాతం సబ్సీడీతో ప్రతి కుటుంబానికి వృత్తి నైపుణ్యం పెంచుకునేందుకు కుటుంబాలు అభివృద్ధి చెందేందుకు రూ.లక్ష రుణాలు ఇవ్వాలని చెప్పారు. 50సం॥లు పూర్తయిన రజకులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,వృత్తి చేసేవారికి చెరువులు,దోబీఘాట్ స్థలాలుపైన రజకులకు పూర్తి హక్కు కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులు భర్తీ చేసి యువతీయువకులకు ఉపాధి కల్పించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే రానున్న రోజుల్లో పెద్దఎత్తున సమస్యల పరిష్కారం కొరకు దశలవారి పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రజకులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని వారన్నారు. రాష్ట్రంలో ఇళ్ల దగ్గర వృత్తి చేసే వారందరికి 200యూనిట్ ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. రజకులు ఐక్యంగా రాష్ట్రంలోనూ జిల్లాలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని రజక వృత్తిని కాపాడేందుకు ఈ ప్రభుత్వమైనా చొరవ చూపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉదయ్,కరెంటు మల్లి, సున్నం వీరేష్,నాగప్ప,ఎల్లప్ప,శివశేఖర్, హనుమేష్,కృష్ణ రమేష్, రంగస్వామి, రాజా,గాది,మల్లి,మంజు,రమేష్,రామకృష్ణ, ప్రకాష్, రాము,వీరేష్,కుబేర,రాజశేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఘటన బాధాకరం..

**:- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు**



**ఆలూరు,జనవరి 9,ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారిని వైకుంఠ ఏకాదశిరోజు దర్శించుకోవాలని భక్తులు టోకన్లు తీసుకునేలోపు ఈ ఘటనలో మరణాలు చోటు చేసుకోవడం బాధాకరమని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు అన్నారు. గురువారం ఆలూరు పట్టణంలోని ఆయన నివాసంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతిచెందడం ఎంతో బాధాకరమన్నారు. ఈ విషాద ఘటన పట్ల బాధితుల కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని,ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షలు పరిహారం ప్రకటించారన్నారు. ఈ ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండ అన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు



**ఆస్పరి,జనవరి 9,ప్రభాతవార్త:** నారాయణ ప్రైమ్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. గురువారం పాఠశాలలో ముగ్గుల,కబడ్డీ పోటీలు నిర్వహించారు. అనంతరం భోగి మంటలు వేసి విద్యార్థులు నృత్యాలు చేశారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆచారి,ప్రధానోపాధ్యాయులు హరి ప్రసాద్‌లు మాట్లాడుతూ సంక్రాంతికి ఒకరోజు ముందు భోగి పండుగతో సంబరాలు చేసుకున్నారు. భోగి అంటే భోగభాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం. ఎలాగంటే పాడిపంటలు సమృద్ధిగా ఇండ్లకు వచ్చే కాల సమయం అని అన్నారు. తెలుగు ప్రజలు జరుపుకొనే అతిపెద్ద పండుగ సంక్రాంతి. ముఖ్యంగా కోస్తాంధ్ర,రాయలసీమ ప్రాంత ప్రజలు ఈ పండుగను నాలుగురోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. గొబ్బెమ్మలు,భోగి మంటలు,గంగిరెద్దులు, పిండి వంటలు,హరిదాసు, కీర్తనలు, రథం ముగ్గులు,కోడిపందేలు ఇలా సంక్రాంతి వచ్చిందంటే ఆ సందడే వేరు. ఈ పండుగ తొలిరోజును 'భోగి'గా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ నిజం, ఉపాధ్యాయులు లావణ్య,గాయత్రి, నిర్మల, రమాదేవి, అంజనమ్మ,తులసి, భవాని,పద్మావతి,నవీన్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్.టి జాబితాలో చేర్చాలి



**కోడుమూరు,జనవరి 9, ప్రభాతవార్త :** వాల్మీకులను ఎస్.టి జాబితాలో చేర్చాలని కోరుతూ కోడుమూరు వాల్మీకీ సంఘాల ప్రతినిధులు గురువారం స్థానిక తాహాశీల్దార్ రామాంజినేయులుకు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్బంగా వాల్మీకి సంఘం నాయకులు శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ భారత దేశంలో పలు రాష్ట్రాలల్లో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించారని గుర్తు చేశారు. అలాగే ఎ.పిలో కూడా కొన్ని జిల్లాలల్లో వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారని, ఇదే విధానం రాయలసీమ జిల్లాల్లో ఉన్న వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై ఎంతో కాలం నుంచి వాల్మీకులు అనేక పోరాటాలు చేస్తున్న పాలక ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ఎన్నికల సమయంలో నేతలు వాల్మీకులకు శుష్క వాగ్దానాలు చేయడం తప్పా ఆ తరువాత వాల్మీకుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో అన్ని జాతుల వారికి కుల వృత్తులన్నాయని అయితే వాల్మీకులకు ఎలాంటి కుల వృత్తులు లేవని, ఆధునిక కాలం నుంచి కూడా తమ జాతీని వారిని వ్యక్తి గత స్వేచ్ఛకు ఉపయోగించు కుంటున్నారు కానీ వాల్మీకుల సంక్షేమం గురించి ఆలోచించే వారు లేరన్నారు. అంతే గాక అన్ని కులాల కంటే తమ జాతి వారే అధికంగా ఉన్నా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలల్లో కూడా తమను గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ పార్టీల నేతలంతా వాల్మీకులను ఓట్ల కోసం వాడు కోవడం తప్ప తమ జాతీ అభ్యున్నతి గురించి ఆలోచించే వారే లేరన్నారు. అందుకే ఇప్పటికైనా పాలక వర్గాలు వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించి సంక్షేమానికి పెద్ద పీట వేయాలన్నారు. అంతే గాక వాల్మీకుల హక్కుల సాధనకై జాతి వారంతా ఒక తాటిపై రావాల్సిన అవసరం ఎంతైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో స్థానిక వాల్మీకి సంఘం నాయకులు అయ్యప్ప,సుధాకర్‌నాయుడు,పెద్ద బోయగేరి మహేష్,జయ్యన్న,పాపన్నలు ఉన్నారు.

## నర్సుక్వార్టర్సు పార్కు అపరిశుబ్రతకు నిలయం



**నంద్యాల, జనవరి 9,ప్రభాతవార్తప్రతినిధి:** నంద్యాల జిల్లా కేంద్రము అయిన పిదప అన్ని రంగాలతో పాటు ప్రజలకు సాయంత్రము వెళ్లలో అహ్లాదకరము ఉండేందుకు ఏర్పాటు చేసిన పార్కులు పచ్చదనము కిట కటిలాడుతున్నాయి కాని ఒక్క నర్సు క్వార్టర్సులో ఉన్న పార్కు మాత్రము అపరిశు బ్రతకు నిలయంగా మారి అక్కడికి వెళ్లాఅంటే మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నంద్యాల పట్టణంలోని ఎన్నో నూతన పార్కులు వెలసడముతో ఉదయము నుండా సాయంత్రము వరకు పని వత్తిడి వల్ల అలసి పోయిన జనంకు ఈ పార్కులు వినోదాన్ని అందిస్తున్నాయి. అయితే నంద్యాల పట్టణంలో ఉన్న నర్సు క్వాటర్సులో ఉన్న పార్కుకు అంద హీనముగా మారింది. చుట్టుపక్కల ఉన్న వారు పార్కు నందు చెత్తచెదారము వేయడముతో అపరిశుబ్రతకు నిలయంగా మారింది. దీనితో పెద్దలు, చిన్న పిల్లలు పార్కులో అడుగు పెట్టాలంటేనే భయపడుతున్నారు. మరో వైపు వేపుగా పెరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతుండటముతో చిన్న పాటి గాలి వీచిన మంటలు వస్తున్నాయని అ ప్రాంత వాసులు భయపడుతున్నారు. అన్ని పార్కులను అబివృద్ధి చెందుతున్న ఈ నర్సు క్వాటర్సులో ఉన్న పార్కుఅందహీనముగా మారింది. దీనికి తోడు పార్కుకు ప్రాకార గోడ కూడా ఎత్తు లేక పోవడముతో కుక్కలు పందులు మూగజీవాలు అదికముగా అక్కడికి చేరుతుండటముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెత్తా చెదారము తొలగించక పోవడముతో అక్కడిక వల్లి ద్వుసన వెదజల్లుతుంది. దీనికి తోడు విద్యుత్ తీగలుచెట్ల తగులుతుండముతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని జనము భీతిల్లుతున్నారు. ఇప్పటికైన మున్సిపాల్టి అదికారులు, విద్యుత్ అదికారులు స్పందించి నర్సు క్వాటర్సులో ఉన్న అపరిశుబ్రతను అలాగే చెట్లకు పెనవేసెకుంటున్న విద్యుత్ తీగలను తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## కనకాద్రిపల్లె గ్రామంలో రామ్‌కో ఆధ్వర్యంలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం

**కొలిమిగుండ్ల, జనవరి9, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో గురువారం రామ్‌కో సిమెంట్ యాజమాన్యం వారు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. కనకాద్రిపల్లె గ్రామంలో డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 218 మంది గ్రామ ప్రజలు వైద్యసేవలు వినియోగించుకున్నారు. రెండు నెలలకు సరిపడ మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను ప్రజలకు సూచించారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఈ సందర్బంగా డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్‌కో మైన్స్ జీఎం అజ్మల్ అహమ్మద్, మైన్స్ డీఎం జియాలజి నాయుడు, నరేష్, డాక్టర్ శశిధర్, రామ్‌కో ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హైదవశంఖారావం సభ విజయవంతం

**-విశ్వహిందూపరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి**

**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న విజయవాడలో జరిగిన హైందవశంఖారావం సభ విజయవంతం అయిందని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి పేర్కొన్నారు. ఈసందర బ్బంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ హిందూ దేవాలయాల స్వయంప్రతిపత్తి కోరుతూ దేవాలయాల రక్షణ కోసం నిర్వహించబడిన హైందవ శంఖారావం దివ్యసభ దిగ్విజయంగా నిర్వహించుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. ఈసందర్బంగా నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ఇంత పెద్ద ఎత్తున హిందూ సమాజం పాల్గొన సభ విజయవంతం అయిందన్నారు. ఎందరో మహానుభావులు ప్రముఖ స్వామిజీలైన రామానుజ శ్రీచిన్నజీయర్ స్వామిజీ, భువనేశ్వరీ పీఠం శ్రీ కమలానందస్వామి, దత్తపీఠం గణపతి సచ్చిదానంద స్వామి ఎందరో పీఠాధిపతులు ఈసమావేశంలో పాల్గొని తమ ఆశీస్సులు అందజేశారు. విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షులు అలోక్ కుమార్, కేంద్రీయ ఉపాధ్యక్షులు మాజీ ఎంపి గోకరాజు గంగరాజు తదితరులు పాల్గొని తమ సందేశాలను అందించారు. ఈమహాసభ ఇంతటి విజయాని న్ని సాధించడంలో కీలకపాత్ర పోషించిన రాష్ట్రమొత్తంలోని మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంతటి మహాకార్యక్రమం సజావుగా సాగేందుకు గత మూడు నెలలుగా తిండి నిద్ర మానుకొని పనిచేసిన వివిధ క్షేత్ర కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకటరామయ్య,సహాయ కార్యదర్శి ఎస్ ప్రాణేష్, కోశాధికారి సందడి మహేశ్వర్‌రావు, ఈపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా భూషాకు మహేశ్వరరెడ్డి



**కొలిమిగుండ్ల, జనవరి9, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామానికి చెందిన భూషాకు మహేశ్వరరెడ్డిని వైసీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం నియమించింది. ఇందుకు కృషి చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని భూషాకు మహేశ్వరరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువకప్పి పూలమాలతో సత్కరించారు. జిల్లాలో వైసీపీ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్బంగా మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈయన వెంట నందిపాడు గ్రామ సర్పంచ్ గురివిరెడ్డి ఉన్నారు.

## తిరుమల దేవస్థానం పాలకమండలి నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం వారు వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్లు ఇవ్వడం కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లలో సరైన ప్రణాళిక లేకుండా క్యూలైన్ కట్టడిచేసే సరైన పోలీస్ వ్యవస్థ చేయకుండా అమాయకులైన హిందువుల మరణానికి కారణమైన టి టి డి నిర్లక్ష్య వైఖరిని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మృతిచెందిన, గాయపడిన హిందూ భక్తులకు ఒక్కొక్కరికి కోటిరూపాయల పరిహారం మరియు గాయపడినవారికి ఉచిత వైద్యంతో పాటు తగినపరిహారం అందించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే స్వర్గస్థులైన వారి ఆత్మలు శాంతించాలని మరియు వారి కుటుంబాల వారికి విశ్వహిందూ పరిషత్ తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందని దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు.

## తిరుపతిలో జరిగిన సంఘటన దురదృష్టకరం

**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** తిరుపతి విష్ణు నివాసం టిక్కెట్ల కౌంటర్ వద్ద జరిగిన తొక్కిసలాట సంఘటన విషయం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు వెంకటరామరాజు అన్నారు. ఈదుదృష్ట సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల ఆత్మకు శాంతికలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సంఘటనపై దర్యాప్తుచేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రాణాలు కోల్పోయిన వారిని చేతగాత్రులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ప్రభుత్వాన్ని కోరారు. బాధ్యులైన అధికారులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎరువులు రసాయనిక మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



**ఆళ్లగడ్డ, జనవరి 9, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండల పరిధిలోని పెర్టిలైజర్స్ డీలర్లు ఎరువులు, రసాయనిక మందులు ఎంఆర్‌పి రేట్లకు విక్రయించాలని నియమ నిబంధనలు పాటించకుండా అధిక ధరలకు అమ్మితే తగిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పెర్టిలైజర్ డీలర్లు వ్యవసాయ ఎరువులు, రసాయనిక మందులు ప్రతి రైతులకు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. కొనుగోలు రైతులకు రసీదు అందజేయాలన్నారు. అలాగే డీలర్ల వద్ద బిల్లు బుక్కులు, స్టాక్ రిజిష్టర్‌లు అప్‌డేట్‌గా ఉంచుకోవాలనా న్నారు. ప్రతిరోజు పెర్టిలైజర్ నిలువలు, గరిష్ట అమ్మకపు ధర అందరికి కనిపించేవిధంగా ప్రదర్శిగా ఉంచాలన్నారు. నియమ నిబంధనలు అనుసరించి వ్యాపారాలు చేసుకోవాలని లేనియెడల పెర్టిలైజర్స్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పంచాయితీ వేలం పాట బకాయిదారులకు నోటీసులు జారీ



**శిరివెళ్ళ, జనవరి 9, ప్రభాతవార్త:** శిరివెళ్ల మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయితీ బహిరంగ వేలం పాటలకు సబంధించినటువంటి బకాయిల రీకవరి కోసం నోటీసులు జారీచేసినట్లు ఈవో అశ్వీన్‌కుమార్ పేర్కొన్నారు. శిరివెళ్ళ మేజర్ పంచాయితీ వేలం పాటలకు సంబంధించి 2014-2023 వరకు రూ.28 లక్షల బకాయిలు ఉన్నట్లు తెలిపారు. దినమార్కెట్, సంతమార్కెట్ మరియు కబేల మార్కెట్‌లకు సంబంధించి రూ.28 లక్షలు బకాయిలు ఉండగా ఆర్ఆర్ యాక్టు ప్రకారం నోటీసులు చేశామన్నారు. గ్రామ పంచాయితీకి బహిరంగ వేలం పాటల ద్వారా బకాయిలు పడ్డ 7మందికి నోటీసులు జారీచేశామని నోటీసులకు స్పందించని పక్షంలో తదుపరి న్యాయపరమైనటువంటి ఆర్ఆర్ యాక్టు చర్యలకు గ్రామపంచాయితీ సిద్దమవుతుందని ఈవో అశ్వీన్‌కుమార్ తెలిపారు.

## రికార్డులు తనిఖీ చేసిన జడ్పీ సీఈవో నాసరరెడ్డి



**కర్నూలు రూరల్, జనవరి 9, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ అభివృద్ది కార్యాలయం నందు గురువారం జడ్పీ సిఈవో జి నాసరరెడ్డి రికార్డులు తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి నాసరరెడ్డి 2023-24 సంవత ్సర వార్షిక తనిఖీల్లో భాగంగా కర్నూలు మండల పరిషత్ కార్యాలయం నందలి రికార్డులను వారి సిబ్బంది సహాయంతో తనిఖీ నిర్వహించి రికార్డుల నిర్వహణ గురించి మండల పరిషత్ సిబ ్బందికి వివిధ సూచనలుచేయడంతో పాటు గ్రామ పంచాయితీల్లో చేతిపంపుల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు గ్రామ పంచాయితీ కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయం సంబంధిత సిబ్బంది యొక్క చరవాణి నంబర్‌ను ప్రదర్శించాల్సి ందిగా సూచించారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి రఘునాథ్, పరిపాలన అధికారి జి వి చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడుమూరులో సంక్రాంతి పండుగ ఉత్సవాలు ప్రారంభం

**- ముగ్గుల పోటీలల్లో ఉత్సాహంగా పాల్గొన్న అధ్యాపకులు,విద్యార్థినులు**



**కోడుమూరు,జనవరి 9, ప్రభాతవార్త:** కోడుమూరు పట్టణంలో సంక్రాంతి ఉండుగ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం స్థానిక నాగార్జున విద్యానికేతన్ పాఠశాలల్లో నిర్వహించిన రంగవల్లుల పోటీలల్లో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. పాఠశాలకు చెందిన క్రీడా మైదానంలో నిర్వహించిన ముగ్గుల పోటీలల్లో మూడు బృందాలుగా ఏర్పడి పోటా పోటీగా అందమైన ముగ్గులను వేసి చూపరులను ఆకర్షించే విధంగా పోటీ పడ్డారు. ఇక్కడ వేసిన ముగ్గులల్లో అందరినీ ఆకట్టునే విధంగా వేసిన వ్యవసాయ విధానాలు,సంక్రాంతి పండుగ విశిష్టతను చాటే ముగ్గులు,చెడు అలవాట్లకు లోను కాకుడదనే ముగ్గుల్లాంటి వాటితో పాఠశాల బృందాన్ని ఆకుట్టు కున్నాయి. ఈ పోటీలల్లో మొదటి బహుమతిగా బి.సునీత,శకుంతల,రెండవ బహుమతిగా పద్మలత,మరియమ్మ బృందం,అలాగే సీనియర్ విద్యార్థినుల విభాగంలో మొదటి బహుమతిగా రమ్యలహరి బృందం,రెండవ బహుమతిగా నందిని,లావణ్య బృందాలు గెలుపొందారు. అదే విధంగా జూనియర్ విభాగంలో తన్విత బృందం,రెండవ బహుమతి అక్షిత బృందంలు గెలుపొందాయి. అనంతరం పోటీలల్లో గెలుపొందిన విజేతలకు మండల విద్యాధికారి వసంతలక్ష్మీ,పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నాగార్జున యాదవ్‌లు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో నాగార్జున యాదవ్ మాట్లాడుతూ భారతీ సంస్కృతికి అద్దం పట్టే విధంగా జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ ఒక్కటన్నారు. ఈ పండుగ విశిష్టత మహిళల ఆచార వ్యవహారాలు,పల్లెలు అందాలన్నీ అందమైన రంగవల్లులతోనే దర్శనమిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సురేంద్రారెడ్డి,ఎమ్మిగనూరు టీడీపీ నాయకులు,సినిమా నిర్మాత జగదీష్,అధ్యాపక బృందం రవితేజ,రాము,నరసింహ, లాశ్య,లక్ష్మీ,వరలక్ష్మీ,మధు, నరేంద్ర, విష్ణు,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు అవగాహన

**కోడుమూరు,జనవరి 9, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని కౌలు కార్డులు తీసుకున్న రైతులకు గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన సదస్సుల్లో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎస్.ఆర్ రామచంద్రరావు మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలను గురించి వివరించారు. రైతు యాజమాన్యం దగ్గర తీసుకున్న కౌలు కార్డు దారులకు ప్రభుత్వం పంట రుణాలను అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ మాట్లాడుతూ కోడుమూరు మండలంలో 283 మంది కౌలు రైతులన్నారని, వీరందరికి పంట రుణాలు ఇచ్చేందుకు అన్ని బ్యాంకులు ముందుకువచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇవో బాలక్రిష్ణ,విఆర్వోలు ఆర్ఎస్‌కె సబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డంకులు..అధికారుల నిర్లక్ష్యం..!



**మద్దికెర,జనవరి 9,ప్రభాతవార్త:** మద్దికెర మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ నుండి మొదలైన సిసి రోడ్డు పనులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు అభివృద్ధికి అడ్డంకులుగా ఏర్పడినాయి. విద్యుత్ బకాయిలు సకాలంలోనే చెల్లించాలని ఇంటింటికి వెళ్లి చెవులు పిండి వసూలు చేస్తున్న విద్యుత్ అధికారుల తీరు మారడం లేదు కానీ గ్రామ అభివృద్ధిలో భాగంగా సిసిరోడ్డు నిర్మాణానికి విద్యుత్ స్థంబాలు అడ్డంగా ఉన్నాయని ఎమ్మెల్యే సభ సమక్షంలోనే తెలిపినప్పటికీ చెవులు దులుపుకుని మాకేం తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కాంట్రాక్టర్లు చేసేది ఏమిలేక సిసిరోడ్డు పనులు నిలుపుదల చేయడం జరిగింది. ఈ విషయంపై విద్యుత్ ఏఈని వివరణ కోరగా మా నుండి డిమాండ్ పంపించాం పంచాయతీ నుండి పేమెంట్ కాలేదన్నారు. పంచాయతీ కార్యాలయంలో ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండ వివిధ పన్నులు వసూలు చేయడానికి కొందరి వ్యక్తులను నియమించుకుని పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ పేమెంట్ ఎందుకు చెల్లించలేదో అర్థం కావడం లేదని పలువురు ప్రజలు వాపోయారు. ఈ విషయంపై ప్రభాతవార్త చరవాణి ద్వారా పిఎస్‌ని వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

## రీసర్వేకు రైతులు సహకరించాలి: తహాశీల్దార్ రమాదేవి



**తుగ్గలి,జనవరి 9,ప్రభాతవార్త:** ఎంతోకాలంగా గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని రీసర్వేకు రైతులు తమ సిబ్బందికి సహకరించాలని తుగ్గలి తహాశీల్దార్ రమాదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని పగడిరాయి గ్రామంలో భూ సర్వేపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్బంగా రెవెన్యూ అధికారులు రీసర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా తహాశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. 20వ తేదీ నుండి పగడిరాయి గ్రామ రెవెన్యూలో సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున రైతులు రీసర్వేలో తమ సిబ్బందికి సహకరించి తమ భూములకు సంబంధించిన సమస్యలను సరిదిద్దుకోవాలని కోరారు. భూ సమస్యలు ఉన్నప్పుడు రైతులు కూడా సహకరిస్తేనే త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. కనుక ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ నాగరాజు,మండల సర్వేయర్ సుధాకర్,విఆర్ఓ నయోమితో పాటు ఆ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాపురంలో సిసిరోడ్డు నిర్మాణ పనులు ముమ్మరం



**చిప్పగిరి,జనవరి 9,ప్రభాతవార్త:** మండలంలోని దౌల్తాపురం గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా చేపట్టినట్లు టిడిపి యువ నాయకులు మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం ఎస్‌సి,బిసి కాలనీలో రూ.10లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగాయి. క్వాలిటీ సిమెంట్,క్వాలిటీ ఇసుక, క్వాలిటీ కంకర వాడాలని కాంట్రాక్టర్లు లింగన్న,సుంకన్నను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన వెంటనే గ్రామాల్లో సిసిరోడ్ల నిర్మాణాలతో మహర్ధశ ఏర్పడిందని పేర్కొన్నారు. ముందుకు ముఖ్యమంత్రి మారుమూల గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి శాశ్వత నిర్మాణానికి కృషి చేస్తాడన్నారు. సిసిరోడ్డు నిర్మాణ పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కాంట్రాక్టర్లు దేగులహాల్ లింగన్న,నేమకల్ సుంకన్న,దౌల్తాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## నారాయణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కర్నూలు విద్య, జనవరి 9, ప్రభాతవార్త:** స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో స్కూల్ ఏజిఎం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంబరాలకు ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ముఖ్య అతిథిగా హాజరయి విద్యార్థులకు పండుగ విశిష్టతను వివరించారు. పల్లె ప్రజలు ఆనందోత్స వాలతో మూడు రోజుల పాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి ఈఉత్స వాలను కొందరు నెలరోజుల పాటు జరుపుకోగా దక్షిణభారతదేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పండుగను భోగి, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో పిలుస్తారన్నారు. రైతులకు పంటలు చేతికి వచ్చే సమయం తమను భోగభాగ్యాలతో ఎప్పటికి ఇలానే ఉంచుమని కోరుకుంటూ ధాన్యం పాలు కలిపి వండిన నైవేద్యంతో ఇంద్రున్ని విష్ణువుని పూజిస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు గాలిపాటలు ఎగురవేయడం, ముగ్గులపోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుమలలో తొక్కిసలాట జరగడం దుర్భష్టకరం..

**:- తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు,జనవరి 9,ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ఏకాదశిరోజు దర్శించుకోవాలని భక్తులు టోకన్లు తీసుకునేలోనే తొక్కిసలాటలో మరణాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతిచెందడం ఎంతో బాధాకరమని, ఈ విషాద ఘటన పట్ల బాధితుల కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందన్నారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షలు పరిహారం,ఒక కాంట్రాక్టు ఉద్యోగం,క్షతగాత్రులు ముగ్గురికి రూ.5లక్షలు,ఇద్దరికి రూ.2లోలు ప్రకటించారన్నారు. ఈ ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండ అన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి సహకరిస్తాం

**- మంత్రి ఫరూక్**



**నంద్యాల టెక్కె, 09 జనవరి, ప్రభాతవార్త:** చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి అన్ని విధాలుగా సహకరిస్తామని అలాగే వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తుందని రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ తెలిపారు. నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణతో పాటు నూతన కార్యవర్గం మంత్రి ఫరూక్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వ్యాపారస్తుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్బంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మెప్మా ద్వారా వీధి, చిన్న వ్యాపారస్తులకు గుర్తింపుకార్డులు, గతంలో ఇచ్చిన కార్డులకు రెన్యూవల్ చేయిస్తామని తెలిపారు. అలాగే సంక్షేమం కోసం పైలట్ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లా మైపాడు రోడ్డులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో నంద్యాలలో కూడా ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించడంపై డాక్టర్ రవికృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు మహబూబుబాషా, చిన్న మాతంగి ఉమామహేష్, కోశాధికారి అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ.31లక్షల విరాళం



**వెల్దుర్తి,జనవరి9,ప్రభాతవార్త:** వెల్దుర్తి పట్టణంలోని 1వ వార్డులో వెలసిన ఆంజనేయస్వామి ఆలయనిర్మాణానికి గ్రామపెద్దలు,మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి రూ.31 లక్షల రుపాయల విరాళంను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం బొమ్మన దశరథరామిరెడ్డి ఆలయానికి వచ్చి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఆలయ నిర్మాణానికి రూ.61లక్షలు ఖర్చు అవుతాయని ప్రతిపాదనలు చేశామన్నారు. అనంతరం తమ వంతుగా ముందుగా నిర్మాణపనులు చేస్తున్న మద్దిలేటికి రూ.5లక్షలు దశరథరామిరెడ్డి అందజేశారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి ఇంత పెద్ద మొత్తాన్ని విరాళంగా ప్రకటించి ముందస్తుగా అడ్వాన్స్ ఇచ్చిన గ్రామపెద్దలు మాజీ ఎంపిపిని గ్రామస్తులు,ఆంజనేయస్వామి భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. మహాశివరాత్రి అనంతరం పనులు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కోదండ,యల్లయ్య,రమేష్, బాలాజి,మధు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పీ పర్యవేక్షణలో ఇస్తేమా విజయవంతం

- : మూడు రోజుల పాటు జరిగిన ప్రార్థనలో శాంతిభద్రతలు ప్రశాంతం
- : 4లక్షల మంది ముస్లిం సోదరులకు భారీ బందోబస్తు
- : చివరి రోజు ఎస్పీ పర్యవేక్షణలో ఆత్మకూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ
- : బందోబస్తులో పాల్గోన్న సిఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బందికి అభినందనలు





**ఆత్మకూరు, జనవరి09, ప్రభాతవార్త:** ప్రపంచ శాంతి కోసం ఇస్తేమా ప్రార్థనాలను చేసుకోవడం శాంతి యుతానికి నాందిగా ఉంటుందని నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, అడిసినల్ ఏఎస్పీ యుగందర్‌బాబు, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్‌లు తెలిపారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో జరిగిన ఉమూమి తబ్లీగి ఇస్తేమా ప్రార్థనాలు చివరి రోజు విజయవంతంగా ముగిసి పోవడంతో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉండడంతో జిల్లా ఎస్పీ అన్ని సామాజిక వర్గాల ప్రజలకు, ముస్లిం సోదరులకు పోలీసుశాఖకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్యలో ప్రార్థనాలు ముగిసి వేయడం రాయలసీమ జిల్లాల నుంచి తరలి వచ్చి అల్లా కరునకోసం ప్రపంచ శాంతి కోసం ఇస్తేమా ప్రార్థనాలు కొనసాగించిన నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి అంతరాయం, ఆవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసుల సేవలు విస్తృతంగా కొనసాగించారు. స్వయంగా జిల్లా ఎస్పీ ఆత్మకూరు పట్టణంలో రోడ్లపై నిలచి ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించారు. ముస్లిం సోదరులు రూ.4లక్షలకు పైగా హాజరై ఉండవచ్చని అంచనవేశారు. పోలీసుల ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేసుకోని మూడ రోజుల పాటు జరిగిన ఇస్తేమా ప్రార్థనాలకు ప్రతి రోజు జిల్లా ఎస్పీ హాజరై శాంతిభద్రతలపై పర్యవేక్షణ కొనసాగంచారు. మూడు రోజుల పాటు జరిగిన ప్రార్థనాలలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ముస్లిం సోదరులు తమ గమ్యస్థానాలకు చేరేందుకు ట్రాఫిక్ నియంత్రణపై చొరవ తీసుకున్నారు. గురువారం చివరి రోజు మూడు లక్షలకు పైగా ముస్లిం సోదరులను ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాలను పంపించే విదంగా చొరవ తీసుకుందన్నారు. ఎలాంటి ఆటంకం లేకుండా ఆవాంచనీయ సంఘటనలు రాకుండా విధి నిర్వహణలో ముస్లిం సోదరులతో కలసి శాంతిభద్రతలు ఆదుపు లో పెట్టి జిల్లాలోనే పోలీసు సేవలు ఇలా ఉంటాయని చూపించారు. మూడు రోజుల పాటు జరిగిన ప్రార్థనాలకు సహకరించి ముస్లిం సోదరులకు, డిఎస్పీ, సిఐ, ఎస్ఐ, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంటా ఆత్మకూరు సిఐలు రాము, సురేష్‌కుమార్‌రెడ్డి, నందికొట్కూరు సిఐ సుబ్రమణ్యం, కృష్ణమోహన్‌రెడ్డి, జయరాముడు, అస్వర్‌బాష, ఇస్మాయిల్, ఎస్‌లువెంకటనారాయణరెడ్డి, ఓబులేసు, కేశవ, సురేష్‌బాబు, విష్ణునారాయణ, పోలీసు సబ్ డివిజన్ ఎస్ఐలు, ఇతర ఎస్ఐలు తదితరులు పాల్గోన్నారు.

## సినిమా థియేటర్ల నిర్వహణపై మార్గదర్శకాలు : సబ్‌కలెక్టర్

**ఆదోని, జనవరి 9, ప్రభాతవార్త**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా గేమ్‌ఛేంజర్, డాకు మహారాజ్ వంటి భారీ బడ్జెట్ సినిమాల విడుదల నేపథ్యంలో థియేటర్ ప్రాంగణాల్లో శాంతిభద్రతలను కొనసాగించేందుకు మరియు సినిమా ఆటోగ్రఫీ చట్టం ప్రకారం నిబంధనలు పాటించేందుకు సూచనలు జారీ చేయబడ్డాయని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. థియేటర్ నిర్వహణకు ప్రత్యేక జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. థియేటర్ ప్రాంగణంలో పరిశు భ్రతా నిబంధనలు కఠినంగా అమలు చేసి బాత్‌రూంలు, పార్కింగ్ ప్రాంతం ఇతర ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. టికెట్ అమ్మకం, ప్రవేశ నియంత్రణ జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌ను ప్రోత్స హించి గుంపుల ఏర్పాటును తగ్గించాలన్నారు. థియేటర్ నిర్వహణలో అన్ని పోలీసు సూచనలు పాటించాలన్నారు. ఈ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆళ్లగడ్డ రూరల్ సిఐగా మురళీధర్‌రెడ్డి బాధ్యతలు

**ఆళ్లగడ్డ, జనవరి 9, ప్రభాతవార్తః**




ఆళ్లగడ్డ రూరల్ సిఐగా డి మురళీధర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తమవంతు కృషిచేస్తామని అలాగే అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. గతంలో తాను ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో పనిచేసిన అనుభవం దృష్ట్యా ఈప్రాంత పరిస్థితులపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో భక్తుల రద్దీ దృష్ట్యా పోలీస్‌శాఖ తరుపున మొత్తం 60 మంది పోలీస్ సిబ్బందితో అన్ని బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం కూడ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యాక్సిస్ బ్యాంకు బ్రాంచీని ప్రారంబించిన కలెక్టరు



**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాలపట్టణంలోని పద్మాయివతి నగరు సమీపములో ప్రవేటు బ్యాంకింగ్ రంగములోఅతిపెద్ద సంస్థగా ఉన్న యాక్సిస్ బ్యాంకు బ్రాంచీనా జిల్లా కలెక్టరు రాజకుమారి గురువారం ప్రారంబించారు. కొత్తగా ప్రారంబించిన యాక్సిస్ బ్యాంక్‌లో వ్యక్తిగత బ్యాంకింగ్ డిజిటల బ్యాంకింగ్ లోన ప్రొడకట్టులు (వ్యక్తిగత బంగారం ఇల్లు వాహనం వర్కింగ్ క్యాపిటల్ టర్మ్‌మొదలైన)బీమా సౌకర్యం యంయస్‌ఎంఈలతో పాటు వ్యవసాయం వ్యాపారాలకు విస్తృత శ్రేణి బ్యాంకింగ్ సేవలను అందించాలని కలెక్టరు సూచించారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని అకస్మికంగా తనికీ చేసిన కలెక్టరు

**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల మండలంలోని కొత్తపల్లె-2 అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు రాజకుమారి గురువారము మధ్యాహ్నము అకపస్మికంగా తనికీ చేశారు. కేంద్రములోని పిల్లల్లో వయసుకు తగ్గ బరువు ఎత్తు ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ తల్లుల్లో కూడా మంచి అవగాహణ తీసుకురావాలని కలెక్టరు అక్కడు వారిని అదేశించారు. సాక్షం అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించిన ప్రీస్కూల మెటీరియల్ లోని 12 రకాల వస్తువులను అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లల ఎత్తు, బరువులను చూసి సంబందిత వివరాలు పొందుపరిచిన లోప పోషణ గ్రోత్ రికార్డులను కలెక్టరు పరిశీలించారు. అలాగే తల్లులకు ఇచ్చే టేక్ హోమ్‌రేషన్ లో అందించే న్యూట్రిషన్ కిట్స్ డ్రింకింగ్ వాటర్ అర్ఓ ప్లాంటు పోషణ వాటికలను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్ పిల్లలలో అన్ని రకాల అబివృద్దిలను పెంపొందించడానికి కృషి చేస్తున్నఅంగన్‌వాడీ కార్యకర్త ఈశ్వరమ్మను టీం సభ్యుల పరితీరును కలెక్టరు అబినందించారు. ఇంకా అంగన్‌వాడీ కేంద్రానికి కావల్సి న సదుపాయాల గురించి అడిగి తెలుపుకుంటు అవసరమైన సౌకర్యాలను వెంటనే సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని స్త్రీశిశుసంక్షేమ శాఖ పిడి లీలావతిని కలెక్టరు అదేశించారు. నిర్మాణ దశలో వున్న రైన్ వాటర్ హార్వెస్టింగ్‌స్టక్చుర్ పూర్తి కానందున సంబందిత వివరాలను తెలుసుకుంటూ సచివాలయ సిబ్బందికి తగు అదేశాలు జారీ చేశారు. అనవంతరము యస్.కొత్తపల్లె యంపిపి ప్రాథమికపాఠశాలను తనికీ చేస్తూ మధ్యమ్నా భోజన పథకము అమలు ఉపాధ్యాయ సిబ్బంది తదితర వివరాలను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.

## నీ రెడ్ మార్క్ హిస్టరీ ఒకసారి గుర్తు తెచ్చుకోండి..!

**- నేను ఎమ్మెల్యేగా ఉన్నంతవరకు ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల ఆటలు సాగవు : ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**



**ఆదోని, జనవరి 9, ప్రభాతవార్త**

నీ రెడ్ మార్క్ హిస్టరీ ఒకసారి గుర్తు తెచ్చుకోండి..! మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నంతవరకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎవరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా సబ్‌రిజిస్టర్ కార్యాలయంలోని అధికారులు మీ భూములు సరిగా లేవని చెబుతూ లేక రెడ్ మార్క్‌లో ఉన్నాయని సాకులు చెప్పి ప్రజలను ఇబ్బంది పెట్టే వారని అదే గతంలో ఎమ్మెల్యేను కలిస్తే ప్రభుత్వ ఫీజు కాకుండా వారికంటూ ఒక ప్రత్యేక ఫీజు చెల్లిస్తే ఉదయానికల్లా రెడ్ మార్క్ తొలగిస్తా.. తొలగించాలని ఆ హిస్టరీని ఒకసారి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పార సారథి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూటమి ఆద్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్నంతవరకు ఆదోని నియోజకవర్గంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరగవని మొన్న జరిగిన రిజిస్ట్రేష్ కూడా బయట వ్యక్తులని అన ఆనరు. కానీ ఇలాంటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయించి ఆదోని ప్రజలకు అండగా నిలుస్తానని అన్నారు. ఇటీవల 321/ఏ సర్వేలో 6.21ఎకరాల కోట్లు విలువ చేసే భూమిని రిజిస్టర్ కార్యాలయ సిబ్బందితో కుమ్మక్కై ఇతర ప్రాంతం వారు అక్రమ దృవీకరణ పత్రాలు సృష్టించి రిజిస్టర్ చేసుకుని కటకటాలైన విషయం విధితమేనన్నారు. సబ్ రిజిస్టర్ హాజీమియా చరిత్రను చూస్తే ఉమ్మడి కర్నూలు జిల్లా అవుకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 2021లో మోసాలు చేయడంతో పోలీస్ కేసు నమోదై సస్పెండ్ అయినట్లు తెలిపారు. బాధితుడు యగ్గటి ఈశ్వరప్పకు భరోసా కల్పిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాన్ని రద్దు పరచుటకు ఉన్నతాధికారులకు సూచించడం జరిగిందన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై మరల పునరావృతం కాకుండ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా ప్రజల ఆస్తుల జోలికి వస్తే నిర్భయంగా అధైర్యపడకుండ వస్తే న్యాయం చేస్తానన్నారు. ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న మార్పు ఇదేనా అని ప్రశ్నించడం జరిగిందని ఎమ్మెల్యేగా పదేళ్లుగా ఉన్న సాయిప్రసాద్‌రెడ్డికి గుర్తు చేస్తున్నాను నీ హయాంలో జరిగిన భూ కబ్జాలపై ఏనాడైనా మాట్లాడినావా..?విలువైన ఆస్తులు రిజిస్టర్ కావాలంటే నీకు కప్పం కడితేనే రిజిస్టర్ అయ్యేది ఇది వాస్తవం కాదా..?సొంత భూ యజమానుల భూములకు అనవసరంగా రెడ్ మార్క్ వేయించి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా..తహశీల్దార్ కార్యాలయ విరమణ పొందిన ఉద్యోగులచే లాభం పొందింది నీవు కాదా..?అని ప్రశ్నిస్తున్నానన్నారు. పొలం రిజిస్టర్ కావాలంటే ఎమ్మెల్యేను ఎందుకు కలవాలని భూ యజమానులు అడిగితే మీ రౌడీ బ్యాచ్ పత్రాలు సక్రమంగా లేవని చింపేసిన సంగతి మర్చిపోయావా..?ఎమ్మెల్యేగా గెలిచి 8నెలలు కావచ్చినా ఒక్కరైనా నన్ను సంప్రదించి రిజిస్టర్ చేసుకున్నారా..అని సవాల్ విసిరారు. రెడ్ మార్క్‌లో, ఆక్రమించుకోవడంలో సాయిప్రసాద్‌రెడ్డి ఉన్నాడా..లేక పార్థసారథి ఉన్నాడా..అని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆక్రమణకు గురైన రిజిస్టర్ పత్రాలను రద్దు చేయిస్తున్న ఘనత మాది, ఇది కాద మార్పు అంటే మీ హయాంలో ఒక్కటైనా రద్దు చేయించావా..పంచాయతీ పేరిట రూ.100కోట్లు సంపాదించిన ఘనత నీది..విలువైన భూములు ఎక్కడ ఉండేది తెలుసుకోండి అంటూ బ్యాచ్‌లను తిప్పించావన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచాక రౌడీలు, గూండాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆదోనిలో కనబడుతున్నారా ఇది కాదా మార్పు అన్నారు. ఉదాహరణకు సర్వేనెంబ్ 352, 354, 503, 504, 341, 342, 444, 355, 44, 43ఏ, 46ఏ2లలో విలువైన భూములను ఆక్రమించుకున్నది నిజం కాదా..?మీలాంటి వారికోసమే కూటమి ప్రభుత్వం అన్యాక్రాంతమైన భూములను ప్రజలకు తిరిగి ఇచ్చేందుకు రెవెన్యూ సదస్సులు చేపడుతుందన్నారు. నష్టపోయిన బాధితులకు ఉపశమనం కలిగేలా న్యాయం చేయాల్సి న ప్రజా ప్రతినిధులు ఎంతసేపు అధికారం కోల్పోయిన బాధలో ఎమ్మెల్యేపై బురద చల్లడానికి ప్రయత్నాలు చేస్తుంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఆదోని ఎమ్మెల్యేగా పార్థసారథి ఉన్నన్ని రోజులు తప్పు చేయను, చేయనివ్వను, తప్పు జరిగితే బాధితులకు న్యాయం చేస్తానన్నారు. నాపై ఆరోపణలు చేసేందుకు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డినే తప్పుడు పత్రాలు సృష్టించిన వారిని దాచిపెట్టి ఇలా వ్యాఖ్యలు చేస్తున్నాడా అనే అనుమానం కూడా కలుగుతుందని సంచనల ఆరోపణలు చేశాడు. రాష్ట్రంలో వైసిపి అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, ఆదోనిలో సాయిప్రసాద్‌రెడ్డిలు పదవుల కల మరిచిపోవాలన్నారు. ఇప్పటికైనా ప్రజలను రెచ్చగొట్టే మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన ఇంచార్ జ మల్లప్ప, టిడిపి నాయకులు మాన్వి దేవేంద్రప్ప, గుడిసె కృష్ణమ్మ, శ్రీకాంత్‌రెడ్డి, ఫకృద్దీన్, బిజెపి నాయకులు కునిగిరి నీలకంఠ, విట్టారమేష్ పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర మంత్రి బీసీ దంపతుల ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

**- భక్తుల సౌకర్యార్థం నిర్మించిన తాత్కాలిక ఆలయాన్ని పరిశీలించిన మంత్రి బీసీ**

**బనగానపల్లెరూరల్, జనవరి9, ప్రభాతవార్త:**



రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి, రా ష్ట్ర థ్రాయ్‌బాక్సింగ్ చైర్ పర్సన్ బీసీ ఇందిరారెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం నిర్మించిన తాత్కాలిక ఆలయాన్ని గురువారం మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో వెలసిన శ్రీ లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్స వాలకు తాత్కాలిక ఆలయ ఏర్పాటు పూర్తయింది. ఇందులో భాగంగానే గత ఏడాది ఈ పురాతన ఆలయాన్ని పునర్నిర్మించేందుకు పడగొట్టారు. అయితే నూతన ఆలయ నిర్మాణం జాప్యం కావడంతో ఈ ఏడాది వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహించడం అసాధ్యంగా మారింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థ్రాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలు ఈ నెల 4వ తేదిన ఆలయ ప్రాంతానికి వెళ్లి తానే స్వయంగా అక్కడ నెలకొన్న పరిస్థితిని గమనించారు. అనంతరం ఆలయ కమిటీతో, స్థానికులతో చర్చించి ఎట్టి పరిస్థితుల్లోను ఈ ఏడాది వైకుంఠ ఏకాదశి పండుగ వేడుకలను నిరాటంకంగా జరపాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆలయ ప్రాంగణం ముళ్ల కంపలతో, రాళ్లతో అస్తవ్యస్తంగా ఉండడంతో యుద్ధప్రాతిపదికన ఆలయ ప్రాంగణాన్ని శుభ్రంచేసేలా చర్యలు తీసుకున్నారు. వైకుంఠ ఏకాదశి వేడుకలకు సంబంధించి ప్రధానంగా శ్రీ స్వామి వారిని కొలువు ఉంచేందుకు అవసరమైన గర్భాలయం, ముఖ మండపంతో కూడిన భారీ సెట్టింగ్‌ను ఏర్పాటు చేశారు. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతులు వైకుంఠ ఏకాదశి వేడుకలను జరపడాన్ని ఎంతో ప్రతిష్మాత్మకంగా తీసుకుని కేవలం ఐదు రోజుల వ్యవధిలో ఆఘమేఘాల మీద నమునా ఆలయ నిర్మాణాన్ని చేపట్టడంతో 10వ తేది వైకుంఠ ఏకాదశి వేడుకల్లో భక్తులు ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకునే వీలు కలిగింది. బనగానపల్లె పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేకువజామునే శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వచ్చి క్యూలైన్ ద్వారా స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దంపతులు కోరారు. అలాగే స్వామి వారి దర్శనార్థం వచ్చే ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశించారు.ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తేదేపా నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతానికి కృషిచేస్తా

**- మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేకు దాల్మిల్ అమీర్ కృతజ్ఞత**

**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్తః**

జిల్లాలో వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతానికి మరింత కృషిచేస్తానని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డా.దాల్మిల్ అమీర్ బాషా అన్నారు. హైదరాబాద్‌లో మాజీమంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని నేరుగా కలిసి వైఎస్సార్‌సీపీ పార్టీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రముఖ స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా గొప్ప అవకాశం కల్పించడమే కాకుండా పార్టీకి సేవ చేసే అదృష్టాన్ని కల్పించారన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి జన్మదినం సందర భంగా ముందస్తుగా కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. ఇటీవలే అమెరికన్ గ్లోబల్ విశ్వవిద్యాలయం సంస్థ వారిచే గౌరవ డాక్టరేట్ పొందిన దాల్మిల్ అమీర్‌ను మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి, శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

## ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవికి రిజర్వేషన్ ఖరారు

- **47 ఏళ్ల తరువాత ఎస్సీ సామాజిక వర్గానికి అవకాశం**
- **దళిత నేతల్లో చిగురించిన ఆశలు**
- **మద్దతు కూడగట్టుకునే యత్నాల్లో ఆశావాహులు**





**ఆలూరు రూరల్, జనవరి9, ప్రభాతవార్త:**

ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ పదవికి ప్రభుత్వం రిజర్వేషన్ ఖరారు చేసింది. రిజర్వేషన్ చేసిన 15 రోజుల నుండి పదవి ఆశించిన వారిలో ఆశావాహులు ఎక్కువ మంది పోటీపడుతున్నారు. 47ఏళ్ల తరువాత ఎస్సీ సామాజిక వర్గానికి అవకాశం వచ్చింది. దీంతో దళిత నాయకుల్లో పదవి పై ఆశలు చిగురించాయి. ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో ఉన్న ఆలూరు 1978లో ఆలూరు వ్యవసాయ మార్కెట్‌గా ఏర్పాటైంది. మొదటి చైర్మన్‌గా బోయ గుండన్న ఎన్నికయ్యారు. వాల్మీకి వర్గానికి చెందడంతోపాటు బేమినిహల్ హనుమంతప్ప, దయ్యాల గోవిందప్ప, గుమ్మనూరు నారాయణ, రెడ్డి సామాజిక వర్గం నుంచి కమ్మరిచేడు తిమ్మారెడ్డి, హరి పుష్పావతమ్మ, మైనార్టీ వర్గం నుంచి ఖలందర్, కురువ సామాజిక వర్గం నుండి జయరామ్, యాదవ సామాజిక వర్గం నుంచి రామ్‌నాథ్ యాదవ్‌లు ఎన్నికయ్యారు. 47ఏళ్ల తరువాత మొదటిసారి ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కావడంతో దళిత వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పదవి కోసం మద్దతు కూడగట్టుకునే యత్నాల్లో దళిత నేతలు ఉన్నారు. అయితే ఎమ్మెల్యే తరువాత ఆ స్థాయిలో ప్రోటోకాల్ ఉన్న మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి కోసం దళిత సీనియర్ టీడీపీ నాయకులు ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే ఇందులో ప్రధానంగా టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ నమ్మిన బంటుగా ఉన్న కొమ్ము రాజుకు నిండుగా ఆశీస్సులు ఉన్నాయని టీడీపీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అయితే గత 30 ఏళ్ల నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న కొమ్ము రాజు చైర్మన్ పదవి తనకే దక్కుతుందన్న ఆశతో ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్రం విడిపోయిన తరువాత 2014 నుంచి మొదటిసారిగా ఆలూరు టీడీపీ టిక్కెట్ వీరభద్ర గౌడ్‌కు కేటాయించగా తన కోసం అహర్నిశలు కష్టపడిన వీరభద్ర గౌడ్ స్వల్ప మెజార్టీతో ఓడిపోయినప్పటికి పార్టీ కోసం పనిచేస్తూ ఎలాంటి పదవులు ఆశించకుండా వీరభద్ర గౌడ్ వెన్నంటే ఉన్నారు. అయితే 2019లో టీడీపీ అధికారంలో లేకపోయినప్పటికి తన వంతు పార్టీ కోసం కష్టపడుతూ పార్టీలోనే కొనసాగారు. గత 47ఏళ్ల తరువాత మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్‌కు రావడంతో పార్టీ కోసం కష్టపడిన తనకే మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి తనకే వస్తుందనుకున్న సమయంలో అనుహ్యంగా పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు సోదరుడు త్యాగయ్యకు వస్తుందని ఆలూరులో జోరుగా ప్రచారం సాగుతోంది. కాగా వీరభద్ర గౌడ్ మద్దతు కొమ్ము రాజుకు ఉండడంతో చైర్మన్ పదవి రాజుకే దక్కుతుందని టీడీపీలోని దళిత సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. అయితే చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే మరి.

## నిబంధనలకు విరుద్ధంగా స్టేడియంలో కంటైనర్ ఏర్పాటు

**కర్నూలు హాస్పిటల్, జనవరి 9, ప్రభాతవార్తః**



కర్నూలు స్పోర్ట్స్ అథారిటి స్టేడియంలో నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ క్రీడల ఇంచార్జీ అధికారి నడవడి విమర్శలకు చవిచూసిన వైనం వెలుగులోకి వచ్చింది. జిల్లా క్రీడా ఇంచార్జీ అధికారి జిల్లా కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించి నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులకు కంటైనర్ స్టేడియంలో తాను లేని సమయంలో రాత్రికి రాత్రి ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇచ్చాడు. వివరాల్లోకి వెళ్లితే కర్నూలు స్టేడియంలో పలు క్రీడా సంఘాలు ఉన్నాయి స్టేడియంలో ఏవరికి రూంలు లేవు. ఏ క్రీడా సంఘానికి కూడ పిఈటి సంగాలకు రూంలు ఇవ్వకూడదని ఏపీ స్పోర్ట్స్ అథారిటి నిబంధనలున్నాయి. స్టేడియం ప్రధాన ద్వారం కుడి ఎడమ వైపున తాము బిల్డింగ్‌లు నిర్మించుకునేందుకు అనుమతి కోరారు. అప్పటి కలక్టర్ వికాస్ రాజ్‌ను అనాటి రాజకీయ ఒత్తిడి జిల్లా ఎంపీ ఒకరి ప్రోద్బలం వలన అనుమతి ఇచ్చారు. కొందరు క్రీడా సంఘ నేతలు కలెక్టర్‌కు వివరించగా వినకపోవడంతో సదరు క్రీడాసంఘాల నాయకులు కోర్టు నుండి స్టే అర్డర్ తెచ్చారు. అప్పటి కలెక్టరు స్టేడియంలో నిర్మాణాలు చేపట్టరాదని జిల్లా స్పోర్ట్స్ అథారిటిని పిఈటి సంఘ నేతలను కలిపి పార్టీగా చేర్చారు కోర్టులో కేసు వేశారు. అప్పటి కలెక్టర్ వికాస్‌రాజ్ ఏపీ స్పోర్ట్స్ అథారిటి (శాప్) ఎండిగా బదిలీ అయ్యారు. ఈవిషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి శాప్ ఎండి 23 జిల్లాల్లోని స్టేడియంల్లో ఎక్కడా నిర్మాణాలు చేపట్టరాదని ఏ క్రీడా సంఘానికి రూంలు ఇవ్వరాదని నిబంధనలు పంపారు. అవన్ని తుంగలో తొక్కి ఇప్పటికి ఇంచార్జీ క్రీడల అధికారి కలెక్టర్‌కు వివరించకుండా అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. సదరు క్రీడా సంఘ జిల్లా మంత్రి టీజీ భరత్ పేరును వాడుకొని కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించినట్లు సమాచారం. ఈతతంగం సదరు జిల్లా మంత్రికి తెలియకుండా జరిగింది. ఇది ఇలా ఉండగా అప్పటి సెట్కూరు సిఈఓ రమణ క్రీడా సంఘాల రూంలు పలు ఇబ్బందులు, రాజకీయ ఒత్తిడి ఎదుర్కొంటూ ఖాళీ చేయించారు. ప్రస్తుతం సదరు క్రీడాసంఘం స్టేడియంలో రూంలు అడిగితే ఇవ్వరని తెలిసి కంటైనర్ డ్రామాకు తెరతీశారు. దీనిపై వివరణ కోరగా క్రీడల ఇంచార్జీ అధికారి తప్పుడు వివరాలు ఇవ్వడంతో అర్థరాత్రి కంటైనర్ స్టేడియంలో వెలసింది. పలు క్రీడా సంఘాలు తమకు కంటైనర్ ఏర్పాటు కొరకు అనుమతులు కోరనున్నారని సమాచారం. కంటైనర్‌పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై శాప్ నిర ణయం తీసుకోనుంది. ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తు న్న అవినీతి అ క్రమాలు, సర్టిఫికెట్ దందా నిర్వహిస్తున్న క్రీడా సంఘం నాయకున్ని వెనకేసుకొస్తున్న క్రీడల ఇంచార్జీ అధికారిపై చర్య తీసుకోవాలని సిబ్బంది క్రీడా సంఘాలు క్రీడాకారులు కోరుతున్నారు.